# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

---

*Thirteenth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Monday, the 8th December, 1958*

The House met at Nine of the Clock

[MR SPEAKER IN THE CHAIR]

## QUESTIONS AND ANSWERS

(SEE PART I)

## BUSINESS OF THE HOUSE

శ్రీ డి రామబ్రహ్మం (కుప్పం) అధ్యక్షా, మనం యీ నగరానికి వచ్చి రెండు సంవత్సరములకు పైగా అయినది ఏయే ఆఫీసులను ఎక్కడెక్కడ locate చేశారో తెలియక మేము చాలాఇబ్బంది పడుతున్నాము ఈవిషయమై యిదివరకు రెండు, మూడు దఫాలు విజ్ఞప్తి చేసుకున్నాకూడ, ఇంతవరకు lists తయారుచేసి మాకు ఇప్పించలేదు కాబట్టి, ఇప్పుడు మీ సిబ్బందిచేతనైనా ఎక్కడెక్కడ ఉన్న head offices ఉన్న ప్రదేశాలను list out చేయించి మాకు అందచేయించాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ మీరు ఒక short notice question గా వేస్తే నేను దీనికి సంబంధించిన మంత్రిగారికి తెలుపుతాను వారు రెండు మూడు రోజులలో తప్పకుండా తెలియజేస్తారు ఇదేమీ కష్టమైన పనికాదు ఇంతవరకు యీ విషయం నా notice కు వచ్చినట్లు నాకు గుర్తులేదు ఇది అవసరమైన వ్యవహారమే కాబట్టి మీరు short notice question వేస్తే సమాధానం వస్తుంది.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

### *Amendments to the Andhra Tenancy Rules, 1957*

*1. Minister for Local Administration and Labour (Sri D. Sanjivayya)* On behalf of the Minister

for Revenue, I beg to lay on the Table of the House, under Section 19 of the Andhra Tenancy Act, 1956, a copy of the amendments to the Andhra Tenancy Rules, 1957 published at pages 560-561 in the Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette dated 13th November, 1958

*Hyderabad and Secunderabad Municipal Corporations Profession Tax Rules, 1957*

*II. Sri D Sanjivayya* I beg to lay on the Table of the House, under Sub-Section (3) of Section 585 of the Hyderabad Municipal Corporations Act, 1955 (Hyderabad Act No. II of 1956), a copy of the Hyderabad and Secunderabad Municipal Corporations Profession Tax Rules, 1957 confirmed in G. O. (Ps) No 788 L A. dated 24-3-1958 and finally published in Rules Supplement to Part II at pages 111 to 116 of the Andhra Pradesh Gazette, dated the 3rd April, 1958.

*Mr. Speaer*: Papers laid on the Table of the House.

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ Andhra Pradesh Pay Committee యొక్క రిపోర్టు unsatisfactoryగా ఉందనీ, grave and critical situation arise అయినదనీ ఒక గౌ సభ్యులు నా దృష్టికి తెచ్చారు ఆ కమిటీ రిపోర్టు ఇప్పుడు మన ముందు లేదు ఇంకా ఎవ్వరికీ దానిసంగతి తెలియదు

ఇది ఇప్పుడు సంబంధంలేనిది కనుక dis-allow చేస్తున్నాను అది సభ ముందుకు వచ్చినప్పుడు మీరంతా ఆలోచింగవచ్చు చర్చించి న్యాయం చెప్పవచ్చును

Now, we shall take up the Andhra Pradesh Khadi and Village Industries Board Bill of 1958. I think the hon. Minister is ready with the Bill.

*The Minister of Endoments and Industries (Sri A. Bhagawanta Rao)* I am ready, Sir.

శ్రీ కె సుబ్బారావు (హిందుపూరు - జనరల్) · On a point of order, Sir. ఇప్పుడు Khadi and Village Industries Bill తెస్తున్నారు. దీనినిగురించి Ordinance జారీ చేయించారు గవర్నరుయొక్క అధికారాన్ని దుర్వినియోగం చేయించి Ordinance జారీ చేయించవలసిన అవసరం ఏమి వచ్చింది అధికారం ఉన్నదికదాయని యీ విషయంలో ప్రభుత్వంవారు తమ అధికారాన్ని దుర్వి

యోగం చేసినారని నా అభిప్రాయం ఇక 8 రోజులలో శాసనసభ సమావేశం అవుతుండగా కూడ ఎందుకు ordinance issue చేశారు? ఇది అధికారాన్ని దుర్వినియోగం చేయడంతప్ప మరొకటి కాదు ఇట్లాచేయడం సరైనదికాదు ఇక దీనిపై మీ అభిప్రాయం చెప్పాలని కోరుతున్నాను

శ్రీ పి సుందరయ్య (గన్నవరం) అధ్యక్షా, నేనుకూడా ఈ సందర్భం లోనే Ordinances గురించి నా అభిప్రాయం చెప్పదలచుకున్నాను

అసలు మన Constitution ప్రకారం శాసనాలు చేసే హక్కు శాసన సభకు, పరిపాలనా యంత్రాన్ని సాగించే హక్కు (executive) Cabinet కు, న్యాయాన్యాయాలు విచారించే హక్కు Judiciary కి యీ విధంగా 3 భాగాలకు మూడురకాల హక్కులు ఇవ్వబడినాయి లెజిస్లేచరుకు ఉన్న అధికారం కొన్ని ప్రత్యేక పరిస్థితులలో, అత్యంతావసర పరిస్థితులు వచ్చినప్పుడు, శాసనసభ సమావేశంలో లేని సమయాలలో మాత్రమే (executive కు) గవర్నరుగారికి ఇవ్వాలని Constitution యొక్క ఉద్దేశం కాని, ఇప్పుడు వచ్చిన నాలుగు Ordinances కూడ శాసనసభ ఉన్నదనే విషయాన్ని దృష్టిలోకి తీసుకోకుండా జారీ చేయబడినాయి ఈ విధంగా చేయడంవలన Constitution యొక్క spirit నే నిర్లక్ష్యం చేశారు ఇది శాసనసభను నిర్లక్ష్యం చేయడం తప్పితే మరొకటి కాదు

కేంద్రప్రభుత్వం 6 నెలల క్రితమే Weights and Measures కు సంబంధించిన Act ను రాష్ట్రప్రభుత్వానికి పంపించినప్పటికీ కూడ యీ ఆరునెలల లోపల యీ శాసనసభ ఆగస్టు నెలలో సమావేశమైనప్పటికీ కూడ బిల్లురూపంలో తీసుకొనిరాకుండా యీమధ్య ఆర్డినెన్సు తెచ్చారు డిపార్టుమెంటు ఉద్యోగులు చేయవలసినపని చేయకుండా ఈ ఆరునెలల నుంచీ నిద్రపోతూ కూర్చున్నారు అక్టోబరు 1 వ తేదీ నుంచి యీ Weights and Measures Act అమలులోనికి రావలసివుంటుంది కాబట్టి, ఆ డిపార్టుమెంటువారికి జ్ఞాపకం వచ్చింది

మన శాసనసభను ఏడాదికి ఒకసారి మాత్రమే prorogue చేసి రెండు sessions గా జరిపించుకోవడమనేది సాంప్రదాయంగా వస్తున్నది. కాని, ఉద్యోగస్థుల అజాగ్రతవల్ల, నిద్రపోతూండడంవల్ల యీనాడు ఆర్డినెన్సురూపం లో తెచ్చారు శాసనసభ సమావేశంలో ఉండగా Ordinance జారీచేసే అధికారం Constitution ప్రకారం గవర్నరుకుకూడ లేదు. కాబట్టి వెంటనే శాసనసభను prorogue చేయించి, గవర్నరు చేత ఆర్డినెన్సు వేయించడమనేది Constitution ను ఛిన్నాభిన్నం చేసే కార్యక్రమం తప్ప మరొకటి కాదు

ఈ విధానం Constitution కు ఎంత విరుద్ధంగా ఉన్నదో గమనించాలని మంత్రులను కోరుతున్నాను. Constitution ను ఛిన్నాభిన్నం చేసేరీతిగా,

దాని యొక్క ఉద్దేశాలను భగ్నంచేసే రీతిగా 6 నెలల నాడు వచ్చిన Weights and Measures Act ను ఆర్డినెన్సు రూపంలో తేవడానికి శాసనసభను కూడా రద్దుచేసి, గవర్నరు దగ్గరకు వెళ్లి ఆర్డినెన్సును issue చేయించారు గవర్నరు గారు కూడ తమ అధికారాన్ని దుర్వినియోగంచేశారు Cabinet కూడ తన అధికారాన్ని దుర్వినియోగం చేసింది పోనీ, ఇది ఏదో పొరపాటు వల్ల యిట్లా జరిగిందనుకుందాము. లేక ఉద్యోగస్థులు నిద్రపోబట్టే యిట్లా జరిగిందనుకుందాము కాని, Khadi and Village Industries Board విషయంలోను, General Sales Tax Validation లోనుకూడ అనవసరంగానే ఆర్డినెన్సులు తేవడం జరిగింది

1956వ సంవత్సరం ఫిబ్రవరిలోనే, మార్చిలోనో సంగ్రప్రభుత్వం General Sales Tax Act కు Amendment Act తెస్తే దానిని గురించి ఇప్పుడు ఆర్డినెన్సు తెచ్చారు 1956 నుంచి కూడా పన్నులు అదనంగా వేస్తూనే వున్నారు వర్తకులు తప్పించుకుపోతున్నారంటే— ఇన్నాళ్లు తప్పించుకోగా లేనిది ఇంకొక నెలరోజులు తప్పించుకుపోతే కొంపమునిగేదేమి ఉంది ? నవంబరు నెలలో సమావేశంజరుగుతుందన్నప్పుడు అప్పుడే బిల్లు తేవలసియుండాలికదా ! మార్చి, జూలై, ఆగస్టు నెలలలో సమావేశంఅయినాము ఆ మూడు సమావేశాలలో కూడ బిల్లు తేలేదు కాని, దీనికి ఒక ఆర్డినెన్సు తెచ్చారు.

Khadi and Village Industries Board ను గురించి కూడ ఆకస్మికంగా తీసుకురావలసిన అవసరం ఏమీలేదు ఇతర రాష్ట్రాలవారు Boards ఏర్పాటు చేసుకున్నారు మన రాష్ట్రంలో యింకా ఏర్పాటుచేసుకోకపోవడం వల్ల ఇండియా గవర్నమెంటు ఇచ్చే contribution రావడం లేదనేది కూడ కొత్తగా తెలిసిన సంగతి కాదు ఇది 2, 3, సంవత్సరాలనుంచీ జరుగుతూనే ఉన్నది బిల్లు ఇదివరకే తెస్తే బాగుండేది

ఆ బిల్లును అపుడు తీసుకొనిరాకుండా మళ్ళీ ఆర్డినెన్సుక్రింద ప్రకటించడం జరిగింది. ఆర్డినెన్సుక్రింద ప్రకటించవలసిన బిల్లేనా యిది ? నవంబరు నెలలో శాసనసభ సమావేశ మవుతుందని తెలిసి, యిన్నినెలలు డబ్బు పోగొట్టుకొన డానికి తయారైనవారు యింకొక నెలరోజులు కూడా ఆగి శాసనసభముందు ప్రవేశపెట్టి చర్చ తీసుకొనకుండా మళ్ళీ ఆర్డినెన్సు తయారు చేయడం ఏవిధంగా సమంజసమని ప్రశ్నిస్తున్నాను ఇది చాలా irregular procedure

ఈ ప్రశ్న వచ్చింది గనుక యిప్పుడే అన్ని విషయాలను గురించి మనవి చేస్తాను. Constitutional principles ను, principles of justice, equity వంటి వాటిని అన్నింటినీ destroy చేసేవిధంగాను, శాసనసభను పూర్తిగా అగౌరవ పరిచే విధంగాను మునిసిపల్ కార్పొరేషన్ ఆర్డినెన్సు చేయడం జరిగింది.

హైదరాబాదు కార్పొరేషను చట్టములోని ఒక చిన్న తప్పును సవరించడానికి కూడా ఆర్డినెన్సు జారీచేశారు ఇటువంటివన్నీ అనవసరం ఆర్డినెన్సు 19 వ తారీఖున జారీ చేశారు అసలు శాసనసభను ప్రోరోగ్ చేయడమేతప్పు ఈ ఆర్డినెన్సు కోసం prorogue చేశారనుకోండి ఆనెల 14 వ తారీఖు గెజిటులో శాసనసభ 24 వ తారీఖున సమావేశమవుతుందని notify చేశారు అంటే. 8, 9 తారీఖుల్లో notification చేశారన్నమాట 8, 9 తారీఖుల్లో 24వ తేదీన శాసనసభ సమావేశమవుతుందని notify చేసి 19 వ తారీఖున ఆర్డినెన్సు issue చేశారు Assembly Rules of Procedure లో సెషన్ అంటే శాసనసభ సమావేశమైన రోజునుండి దానిని Prorogue చేసేవరకు అని definition వుంది అయితే ప్రభుత్వం '19 తారీఖున సమావేశానికి పిలువబడింది గాని, సమావేశము కాలేదు' అని technical గా (constitutional గా కాదు) జవాబు చెప్పవచ్చు దురదృష్టవశాత్తు మన ప్రభుత్వం యింత అద్భుతంగా పనిచేస్తుందని అనుకో లేదు కాబట్టి రూల్సును ఆవిధంగా చేసుకున్నాం ఇదంతా చూస్తుంటే పాతఇంగ్లీషుప్రభుత్వంలోవలె శాసనసభ అంటే లక్ష్యంలేకుండా వ్యవహరించడం జరుగుతున్నదని తేలుతోంది అందుకు ఉదాహరణం యీ ఆర్డినెన్సు చేయడమే 24 వ తారీఖున శాసనసభ సమావేశమవుతుందని తెలిసి 19 వ తారీఖునే ఆర్డినెన్సు యివ్వవలసిన అవసర మేమిటి ? అయిదు రోజులు ఆగ కూడదా ? మన రూల్సులో ఏ బిల్లు అయినా గెజిటు నోటిఫికేషన్ చేసే దాని కొరకు శాసన సభాధ్యక్షుడు సంతకంచేస్తే చాలునని వుంది ఆ విధంగా చేసిన బాగుండేది శాసనసభ వుంది, దానికి గౌరవం యివ్వాలి, దానియొక్క హక్కులు యివి సామాన్యంగా, emergency situations లో తప్ప వాటిని encroach చేయకూడదు అనే విషయం అసలు గమనించడమే లేదు

అధ్యక్షా, మన మందరం రాజకీయోద్యమంలో స్వాతంత్ర్యంకొరకు పోరాడాము ఆ రోజుల్లో శాసనసభా సభ్యులను అరెస్టుచేయడానికి బ్రిటిషు ప్రభుత్వం పూనుకున్నది అటువంటప్పుడు శాసనసభయొక్క హక్కుల గురించి అనేకమంది శాసన సభాధ్యక్షులు రూలింగ్సు యిచ్చివున్నారు శాసనసభ సమావేశం అంటే అది prorogue చేసి లేకున్నప్పుడు తప్ప notice యిచ్చినప్పుడు అయినా సరే అది సెషన్‌లో వున్నట్లే లెక్క. ఆ రోజుల్లో జరిగినవి నేనిప్పుడు quote చేయలేను గాని ఆ విషయాలన్నీ ఆ వుద్యమంలో పాల్గొన్న మనకు గుర్తు వున్నాయి కల్లూరి సుబ్బారావుగారికి కూడా గుర్తువుండే వుంటుంది

శాసనసభను పిలిచిన తరువాత ఏ సభ్యుని అయినా అరెస్టు చేసినట్లయితే అది illegal క్రింద, శాసనసభను అగౌరవపరిచేరీతిగాను వుంటుందని ఆ రోజుల్లో శాసనసభాధ్యక్షులు రూలింగ్స్ యిచ్చివున్నారు ఆ విధంగా రూలింగ్సు యివ్వడమే కాకుండా పభుత్వాన్ని పిలిచి ఆవిధంగా చేయగూడదని, [illegible]

రోజులున్నవి ఇంపీరియలిస్టులకు వ్యతిరేకంగా పోరాడుతున్నప్పుడు కాంగ్రెసు పార్టీ తీసుకున్న stands ను దృష్టిలో పెట్టుకోవాలి శాసనసభను పిలిచిన తరువాత యీ emergency powers అన్నీ వుపయోగించకూడదనేది Constitution యొక్క spirit technical గా చూసినప్పటికి Civil Court స్థానంలో Sessions Court అనే మాట మార్చడానికి అయిదు రోజులు ఆగితే ఏమి కొంప మునిగిపోతుంది? ఏమి ప్రళయం వస్తుంది? హైదరాబాదు నగరం కొట్టుకొని పోతుందా? ఆర్డినెన్సు చెయ్యకపోతే యిక్కడేమైనా అల్లర్లు జరుగుతాయా?

ఇక మొదటి ఆర్డినెన్సును Weights and Measures గురించి ఉద్యోగుల నిర్ధరవదలగొట్టి శాసనసభముందు పెట్టవలసింది. కేంద్రప్రభుత్వం ఆరు నెలలనాడే దానిని పంపినప్పటికీ జులై సమావేశంలోను, ఆగష్టు సమావేశంలోను కూడ దానిని తీసుకరాలేదు ప్రభుత్వోద్యోగులు సరియైన బాధ్యత తీసుకోనడంలేదు. మంత్రులు ఊరికే సంతకాలు చేసి శాసనసభను అగౌరవపరిచే స్థితి వస్తున్నది.

'As soon as possible the Bill must be placed on the Table of the House' అని వున్నది ఇక్కడ 'as soon as possible' అంటే పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారం సమావేశం అయిన మొదటి రోజునే ఆర్డినెన్సుల నన్నిటినీ Table మీద పెట్టాలి ఈ నాలుగు ఆర్డినెన్సులనూ మొదటి రోజునే Table మీద పెట్టారా? మొదటి రోజున పెట్టలేదు. రెండు మాత్రం వారం రోజులు అయినతరువాత పెట్టారు 'Khadi and Village Industries' మూడు రోజుల తరువాత Table మీద పెట్టడం జరిగింది 'మాకు మెజారిటీ వుంది' అనే ధోరణిలో మంత్రివర్గం వ్యవహరించడం జరుగుతోంది

ఈ విషయాలన్నీ సీరియస్‌గా ఆలోచించి యికముందు యిటువంటివి జరుగకుండేందుకు మీరు రూలింగు యివ్వాలని కోరుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) అధ్యక్షా, శ్రీ సుందరయ్య గారు తెలిపిన విషయాలన్నిటితో ఏకీభవిస్తూ మరొక చిన్న విషయం తమ దృష్టికి తీసుకరాదలచాను

ఆర్డినెన్సులు పాస్‌చేసే తారీఖు గెజిటులో వేస్తారు ఆ తరువాత అను కున్న తారీఖునాటికి అది publish కాదు. Publish అయిన ఎంతో కాలానికి గాని అది మాకు చేరదు. అసలు ఆర్డినెన్సు పాసయిన వెంటనే దానిని శాసన సభ్యులందరికీ పంపించాలి. అయితే 'మేము గెజిటు పంపిస్తున్నాము గదా!' అంటే సరిపోదు. ఇప్పుడు జరుగుతున్నది ఏమంటే— అసలు publish చేసే తారీఖుకు, అది బయటకు వచ్చే తారీఖుకు తేడా వుంటున్నది. అది అచ్చుఅయి పోస్టులో మాకు చేరేప్పటికి ఒక వారంరోజులు పడుతున్నది. ఒక్కొక్కసారి 'ఆర్డినెన్సు పాస్ అయింది—కాపీ లిస్టు మీకు చేరిందా' అని అడిగే పరిస్థితి కూడా

వస్తున్నది ఉదాహరణకు Weights and Measures ఆర్డినెన్సు publish అయింది ఇక రూల్సు పబ్లిష్ కావాలి ఆ రూల్సు publish అయేంతవరకు తారీఖు ముందువేసి తరువాత పంపిస్తే అది ఆర్డినెన్సు ఏ తారీఖున అమల్లోకి వస్తుందో ఆ తారీఖు తరువాత 12 రోజులకు ordinary post లో ఆర్డినెన్సు కాపీ గెజిటుతో పాటు వచ్చింది ఈ పద్ధతి వలన అసలు ఆర్డినెన్సు పాస్ అయిందీ లేనిదీ మాకు తెలియదు ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆర్డినెన్సు కొన్ని జిల్లాలలో అప్పుడే అమలుపరచ బడింది అసలు శాసనసభ అనేది ఊరికే ముద్ర వేయడానికి కూర్చున్నది అనే రీతిగా వ్యవహరించడం జరుగుతున్నది ఈ విష యాలు నేను క్రిందటిసారి ఆంధ్ర యూనివర్సిటీకి సంబంధించిన బిల్లు వచ్చినప్పుడు చెప్పడం జరిగింది

వారు ఎంతసేపూ pass అవుతుంది, అవుతుంది అని అంటున్నారు Executive orders కు, ఈ ordinances కూ తేడా ఏమీ కనిపించడంలేదు గవర్నర్ పేర సంతకంచేస్తే ordinance అంటున్నారు ఒకసారి గవర్నరుపేర సెక్రటరీ సంతకం చేస్తున్నాడు ఈ రెంటినీ ఒకటిగానే తీసుకొనివచ్చి ordinance అనేసరికి, శాసనసభకు ఉన్న ప్రతిపత్తి, దాని గౌరవం, స్థాయి చాలవరకు కించపర్చబడుతోంది దీనిని రక్షించవలసి ఉన్నదనిమాత్రం నేను చెబుతున్నాను

శ్రీ కె లక్ష్మణ్‌బాపూజీ (చినకొండూరు) అధ్యక్షా, శాసనసభను సమావేశపరచడానికి నోటీసు ఇచ్చినతరువాత Ordinance చేయరాదు, అది సాంప్రదాయం కాదనేవాదం సరైనది కాదని నా అభిప్రాయం ప్రత్యేక పరిస్థితులలో ఏమైనా urgency ఉంటే Ordinance చేయవచ్చు. కానీ Khadi and Village Industries అనే పేరుతో నున్న బిల్లు కు ఏమి urgency ఉన్నదో. నాకు కనిపించడంలేదు ఈ Ordinance కు కారకులు ఎవరైననూ, వారు శాసనసభ గౌరవాన్ని ఎక్కువగా దృష్టిలో ఉంచుకోకుండా వ్యవహరిస్తున్నట్లు అభిప్రాయపడవలసివస్తోంది దానికి సరైనమార్గం శాసనసభకూడా అవలంబిం చాలని నా అభిప్రాయం నేను ఇంతకుముందే ఈ Ordinances కు proro- gation కు కారణమేమిటని మంత్రిగారిని అడిగాను Weights and Measures Act ను 1st October 1958 నకే అమలు జరుపవలసి ఉన్నందున, విధిలేక Ordinance చేయవలసివచ్చిందని చెప్పారు ఒక చట్టాన్ని అమలుజరపడానికి ఒక బిల్లును Act రూపంలో తేవడానికి శాసనసభను [illegible] చేయ[illegible] దానిని Ordinance ద్వారా అమలు జరపడం ప్రజాస్వామ్య[illegible] నా [illegible] మైన అభిప్రాయం దానికి [illegible] వ్యవధి [illegible] శాసనసభను పిలిచి ఆ బిల్లు [illegible] కానీ ఆవిధంగా [illegible] జరుగ[illegible]

Weights and Measures Bill ఎంతో కాలంనుంచి ప్రజల దృష్టిలో ఉంది ఇది రాష్ట్రం తయారుచేసే బిల్లుకూడా కాదు కేంద్ర ప్రభుత్వం తయారుచేసిన Policy Draft ప్రకారం ఈ రాష్ట్ర బిల్లు ఉంటుంది ఇది ఎంతోకాలం పూర్వమే శాసనసభ ముందు రావలసిఉండెను ఈవిధంగా ఇంత ఆలస్యం కావడానికి వీలులేదు

శ్రీ పి సుందరయ్య వారి department కు 6 నెలల పూర్వమే వచ్చింది వారు నిద్రపోతున్నారు

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ Bill ను law గా మార్చే అధికారం శాసన సభకు ఉంది ప్రత్యేక పరిస్థితులలో ఆ అధికారం తాత్కాలికంగా గవర్నర్ గారికి ఇవ్వబడుతుంది వారు ప్రభుత్వ సలహా ప్రకారమే చేస్తూ ఉంటారు

ప్రభుత్వంలోని administrative defects వలన, లేక దానికి సంబంధించిన మంత్రుల అసమర్థత వలన ఈ బిల్లును గతంలో శాసనసభ సమావేశంలో ఉన్న ప్పటికీ సభముందు పెట్టకుండా, అసెంబ్లీని "ప్రోరోగ్" చేసి వారు ఈవిధంగా Ordinance తేవడం న్యాయమైన పద్ధతికాదు ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతు లను అవలంబించకుండా, వాటిని నిర్లక్ష్యంచేసే ఒక tendency ని create చేస్తు న్నదనే సంశయం కూడా కలుగుతోంది ఇది చాలా తీవ్రంగా ఆలోచించవలసిన విషయమని నేను భావిస్తున్నాను

ఈ విషయంలో ఇకముందు ఈవిధంగా జరుగకుండా ఏమి చేస్తే బాగుంటుందో ఆలోచించాలి రూల్సు ఏమైనా మారిస్తే బాగుంటుందా? ఇక ముందు ఈలాంటివి జరగవని ప్రభుత్వమేమైన undertaking తీసుకొంటుందా? ఈ విషయం స్పష్టంగా తేలవలయునని నా అభిప్రాయం

మిస్టర్ స్పీకర్ పరీక్షచేసి చూద్దాము

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు (వడమలపేట) సభ సమావేశంలో లేనప్పుడు గవర్నర్ గారు ఆర్డినెన్సు చేయవచ్చునని ఉన్నది రాజ్యాంగంలోని 213 వ Article లో

"If, at any time, except when the Legislative Assembly of a State is in session, or where there is a Legislative Council in a State, except when both Houses of the Legislature are in session, the Governor is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action, he may promulgate such Ordinances as the circumstances appear to him to require "

ఆ అధికారం ఉన్నది లేదని చెప్పడానికి లేదు Assembly కాని two Houses కాని సమావేశంలో లేనప్పుడు, అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు, గవర్నర్ ఆర్డినెన్సు చేయవచ్చుననేది దానిలో ఉంది Houses సమావేశంలో ఎందుకు లేకుండా పోతున్నాయనేది మనం ఆలోచించవలసి ఉన్నది "ప్రొరోగ్" చేయడంవల్ల session లో లేకుండా పోతున్నాయి ఆర్డినెన్సులు చేయడం కోసం "ప్రొరోగ్" జరుగుతోందా, లేక వేరే కారణాలు ఉన్నాయా, అనేది ఆలోచించాలి ఆర్డినెన్సులు చేయడంకోసం porogue చేయడం ప్రజాస్వామ్యానికి అనుగుణంగా ఉన్నదా? అనేది ఆలోచించాలని మనవిచేస్తున్నాను Prorogue ఎప్పుడు చేయవచ్చుననే విషయంగురించి, section 85 of the Constitution లో "The President shall from time to time summon each House of Parliament to meet at such time and place as he thinks fit, but six months shall not intervene between its last sitting in one session and the date appointed for their first sitting in the next session " అని ఉన్నది

దీనివల్ల అర్థమౌతున్న విషయం ఇది Session లో ఉన్న House ను ఈ వేళ adjourn చేసుకొని వెళ్ళిపోతాము మళ్ళీ ఆరునెలల లోపల సమావేశం కావాలి ఆరుమాసాలకు దాటిపోయేటట్లు ఉంటే prorogue చేయవచ్చు Next section చూడండి "The president from time to time prorogue the House or either House" అని ఉన్నది

ఈ రోజు మనం adjourn చేసే ఆరునెలలలోగా meet కాకుండా ఉండే సందర్భం ఉంటే, అప్పుడు దానిని prorogue చేసి, ఆరునెలలు దాటిన తరువాత మళ్ళీ meeting పెట్టుకోవచ్చు

సెషన్‌లో ఉన్నట్లయితే ఆరు నెలల లోపల మీటింగు కావాలి ఇదే ఒక కారణం అని చెప్పను ప్రొరోగేషన్‌కు ముఖ్యమైనకారణం ఏమిటి అంటే, ఈరోజున మనం ఇంటికి పోతున్నప్పుడు, తిరిగి ఆరు నెలలలోపున, మనం ఇక్కడి రావడానికి సాధ్యంలేదని అనుకొన్నప్పుడు, గవర్నరు ప్రొరోగ్ చేయవచ్చు

మిస్టర్ స్పీకర్ సంవత్సరం మధ్యలో ప్రొరోగ్ చేసితీరాలి అనేది ఎక్కడా లేదన్నమాటేకదా !

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు చేసితీరాలి అని ఎక్కడాలేదు

మిస్టర్ స్పీకర్ Financial year అయిపోగానే ప్రొరోగ్ చేయాలని ఎక్కడా లేదా ?

శ్రీ ఆర్ బి. రామకృష్ణరాజు : ఎక్కడాలేదు May's Parliamentary Procedure లో ఏమైన ఉన్నదేమో నేను చూడలేదు

మిస్టర్ స్పీకర్ దానిలో ఏమీలేదు

శ్రీ ఆర్ వి రామకృష్ణరాజు రాజ్యాంగంలో దీనిని గురించి ఎక్కడా లేదు అయితే ఒక మీటింగుకు, యింకొక మీటింగుకు మధ్య విరామము ఆరు నెలలు దాటే అవకాశం ఉంటే, ప్రొరోగ్ చేయాలి ఇది ఒక కారణం ఇంకా ఇతర కారణాలు కూడ ఉండవచ్చు అనేకమైన questions కాని bills కాని మురిగిపోతోంటే, అటువంటి సందర్భంలో ప్రొరోగ్ చేస్తే బాగుంటుందని చేయవచ్చు ఈ సందర్భంలో ముఖ్యంగా తమకు ఒక విషయం మనవి చేస్తున్నాను ఒక ఆర్డినెన్సును తీసుకొనిరావడానికి, House ను ప్రొరోగ్ చేయడం అనేది, సరియైన పద్ధతి కాదని నా యొక్క అభిప్రాయం అత్యవసరమైన సందర్భంలో సభను ఏర్పాటు చేయవచ్చు మమ్మల్ని పిలువవచ్చు అంతే గాని ఒక ఆర్డినెన్సు తేవడానికి House ను ప్రొరోగ్ చేయాలి అనే పద్ధతి మాత్రం సరియైనది కాదు, అది పార్లమెంటరీ సాంప్రదాయం కాదని నా యొక్క అభిప్రాయం తమరు దానినిగురించి నిర్ణయించాలని కోరుతున్నాను

శ్రీ పి నరసింగరావు (హుజూరాబాద్-జనరల్) అధ్యక్షా ! సుబ్బారావు గారు raise చేసిన point of order మీద సుందరయ్యగారు వెలిబుచ్చిన అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను ఈ సందర్భంలోనే రామకృష్ణరాజుగారు Constitution reference కూడ యివ్వడం జరిగింది " ఆరుమాసాల కన్న ఎక్కువ సమయం దాటిపోతే ప్రొరోగ్ చేయాలిగాని, వేరే పరిస్థితులలో చేయ కూడదు " అన్నట్లుగా ఆ reference వల్ల భావించవచ్చు ఆరుమాసాలు దాటకుండా ఉన్నట్లయితే అసెంబ్లీ సెషన్‌లో ఉన్నట్లే భావించాలి ఈ సందర్భంలో ప్రొరోగ్ చేయడం జరిగింది కేవలం చిన్న చిన్న నాలుగు ఆర్డినెన్సులు తేవాలనే ఉద్దేశ్యంతో ప్రొరోగ్ చేయడం జరిగింది ఆ విషయం చాలా స్పష్టంగా కనపడుతున్నది అయితే, ఈ ఆర్డినెన్సులు ముఖ్యమైనవా, అవి తీసుకొనిరావడానికి ఏమైనఎమర్జన్సీపరిస్థితులు ఉన్నవా? అంటే అటువంటిది ఏమీలేదు కార్పొరేషన్ గురించి, ఖాదీబోర్డు కాన్స్టిట్యూషన్ గురించి, సేల్సుటాక్సు శాసనం గురించి, నాలుగు ఆర్డినెన్సులు తీసుకొనిరావడం జరిగింది. వీటిల్లో అంత అర్జెన్సీ ఎక్కడా కనుపించడంలేదు ఒకవేళ అర్జంటే అనుకొంటే నవంబరులో సెషన్ ప్రొరోగ్ చేయకుండా అసెంబ్లీని పిలిచే అవకాశంఉంది అలా చేయకుండా ఆర్డినెన్సులు తీసుకొనిరావడం జరిగింది ఇట్లు సామాన్య పరిస్థితుల్లో ఆర్డినెన్సులు ఉపయోగించడం వల్ల అసెంబ్లీయొక్క గౌరవానికి, సభ్యుల హక్కులకు భంగం చేసినట్లే అవుతుంది Weights and Measures బిల్లు కేంద్ర ప్రభుత్వం నుంచి, మన ప్రభుత్వానికి వచ్చి 6 నెలలు అయినట్లు సుందరయ్యగారు చెప్పడం వల్ల తెలిసింది ఈ బిల్లు అర్జంటు అనుకొన్నప్పుడు జూలై, ఆగష్టులలో మనం సెషన్‌లో ఉన్నప్పుడు తేవచ్చుకదా ! అలాచేయకుండా ఆర్డినెన్సు ద్వారా ఈ బిల్లులు

తీసుకొనిరావడం. సభ యొక్క గౌరవానికి భంగకరమే ! ఈ Weights and Measures గురించి ప్రజలు మమ్మల్ని అడిగినప్పుడు మేము ఏమీ ద న్ని గురించి చెప్పలేని సందర్భం ఏర్పడింది ఆ కాపీలు గజెట్ కావడంవల్ల ఆలశ్యంగా మాకు అందినవి దీనికి సంబంధించిన సమాచారము ప్రజలకు సరిగా తెలియనే తెలియదు ఇలాంటి పరిస్థితులు కల్పించడం ఎందుకు ? ప్రత్యేక పరిస్థితులలో ఉపయోగించే అధికారాన్ని normal పరిస్థితులలో ఉపయోగించడం అనేది పార్లమెంటరీ సాంప్రదాయాలకు విరుద్ధమైన విషయమని, ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలోకి తీసుకోవాలని మనవిచేస్తున్నాను

శ్రీ వి బి. రాజు అధ్యక్షా ! ఈ ఆర్డినెన్సులు చేయడానికి ఒక ప్రత్యేకమైన motive ఉన్నదనే ఉద్దేశ్యంతో కొంతమంది మాట్లాడారు అది నిజంకాదు ప్రొరొగేషన్ కాని, అడ్జర్న్మెంటు గాని చేసే రెండు అధికారాలు ఉన్నాయి అడ్జర్న్మెంటు అంటే సెషన్ అనేది నడుస్తున్నట్లే భావించాలి ఆ తెదీ నుంచి ఆరునెలల లోపల మళ్లీ సెషన్‌ను పిలవాలి

*Mr Speaker* The provision says that six months shall not lapse between the last sitting in one session and the first sitting in the next session

శ్రీ వి బి రాజు అసలు సెషన్ అంటే ఏమిటి ? Adjourn అయినప్పటికి కూడ దానిని సెషన్ అంటారు ప్రొరోగ్ చేసినట్లయితే మళ్ళీ ఆరు నెలల లోపున sitting కావాలి ఇప్పుడు చదివిన సెక్షన్‌లో, 'Six months shall not lapse ' అని ఉన్నది

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు సెషన్ ఉన్నప్పుడు మొదటి మీటింగుకు, రెండవ మీటింగుకు ఆరు నెలల విరామము ఉండకూడదని దాని అర్థము

The provision says

"The Governor shall from time to time summon the House or Houses of the Legislature of the State to meet at such time and place as he thinks fit, and six months shall not intervene between its last sitting in one session and the date appointed for their first sitting in the next session "

*Sri R Lakshminarasimham Dora (Tekkali)* There is a distinction between 'session' and 'sitting' The term used is 'sitting' There may be a number of sittings in a session. The last sitting of a session and the first sitting of the next session, in between the two there should not be more than six months. There is a sharp distinction between a 'session' and a 'sitting.' A

session is more comprehensive than a sitting The same session may continue for eight months with different sittings When the session is continuing, the jurisdiction vests in the Speaker to call for a meeting and the Governor has nothing to do with it Between the last sitting of one session and the meeting of the new session, there should not be more than six months.

*Mr Speaker* I agree with him and the hon. Minister may proceed on that assumption.

శ్రీ వి బి రాజు ప్రొరోగ్ చేయనప్పుడు sitting ను పిలచే అధికారం స్పీకర్‌కు ఉంది ప్రొరోగ్ చేసినట్లయితే, అప్పుడు పిలచే అధికారం గవర్నరుకు ఉంది

*Mr Speaker* The six months has nothing to do with prorogation

ఈ తగవు ఎక్జిక్యూటివ్‌కు పార్లమెంటుకు మధ్య వచ్చింది పార్లమెంటు పెద్దఆందోళనచేసి హక్కులు సంపాదించుకున్నది ఒక్కొక్కసారి పార్లమెంటు అయిపోయిన తరువాత రెండేండ్లవరకు పిలవని సందర్భాలు కూడా ఉన్నాయి అటువంటి సందర్భాలలో పార్లమెంటు ఆందోళనచేసి, పోట్లాడి ఈ హక్కులు సంపాదించుకున్నది కొన్నాళ్ళు king ఉండేవాడు, తరువాత executive వచ్చింది. ఒక్కొక్కసారి పిలవనే పిలవని సందర్భాలు ఉన్నాయి అందుచేతనే ఒక మీటింగు అయిపోయిన తరువాత, మళ్ళీ మీటింగు ఏర్పాటు చేయుటకు మధ్య ఆరునెలల వ్యవధికంటె ఎక్కువ ఉండకూడదని మన రాజ్యాంగములో వ్రాసు కొన్నాము ఈ విధంగా వ్రాసుకున్నందువల్ల పార్లమెంటు యొక్క హక్కులకు రక్షణ ఏర్పడుతోంది ఇప్పుడు మీరు ప్రొరోగేషనుమీద ఏమీ మాట్లాడుతారో చెప్పండి

శ్రీ వి బి రాజు ప్రొరోగేషన్ చేసినట్లయితే, అప్పటికి ఉండే కార్య క్రమమంతా రద్దు అయిపోయి క్రొత్త కార్యక్రమము వస్తుంది. అడ్జర్న్ చేసి నట్లయితే పాత బిజినెస్ కంటిన్యూ అవుతుంది. ప్రొరోగ్ అయినప్పుడు సెషన్‌ను గవర్నరు పిలవాలి, అడ్జర్న్ అయినపుడు స్పీకర్ పిలవవచ్చు

*Mr Speaker* : Governor is the Head of the Executive and the Speaker is the Head of the Assembly

శ్రీ వి బి రాజు Governor is the Head of the State, Sir ఇప్పుడు ప్రొరోగేషన్ చేసినందువల్ల continue అవుతున్న business కాని, ప్రశ్నలు గాని ఏమైన పోయినవా ? అలా ఏదైన కంప్లయింట్ ఉన్నదా ? ప్రొరోగేషను

చేసినందువల్ల ఈ House కు ఏమైన యిబ్బంది కల్గిందా ? అటువంటిది ఏమైన చెప్పినట్లయితే

శ్రీ పి సుందరయ్య మంత్రిగారూ, మేము పోట్లాడినప్పుడు మీరులేరు.

శ్రీ వి బి రాజు ఫరవాలేదు

శ్రీ పి సుందరయ్య ఆక్షేపణ తెలపడానికని, నేను అనలేదు మీరు లేకపోయిన, మీ తరఫున యిద్దరు ముగ్గురు మంత్రులు ఉన్నారు ఈచర్చ జరిగినప్పుడు లేరనే ఉద్దేశ్యంతోనే, అన్నాను ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కూడ, ఒక సాంప్రదాయంగా సంవత్సరంలో ఒకే పర్యాయం, ప్రొరోగ్ చేయడం జరుగుతూవచ్చింది బడ్జెట్టు సెషన్ అయిపోయిన తరువాత జులై, ఆగస్టు సెషన్ను ప్రారంభించినప్పుడు ప్రొరోగ్ చేయడం జరుగుతూ ఉంది కాని యింకొకప్పుడు ప్రొరోగ్ చేయడంలేదు ప్రొరోగ్ చేసిన తరువాత పిలచిన సెషన్లో గవర్నరు అడ్రెస్ ఉంటుంది దానిమీద డిస్కషన్సు ఉంటాయి అందుచేత బడ్జెట్టు మీద డిస్కషన్, ఈ గవర్నరు అడ్రెస్సుమీద డిస్కషన్ ఒకేసారి జరుగకుండా ఉండేందుకు, రెండింటికి సరియైన వ్యవధి, సభ్యులకు యిచ్చేందుకు మనం ఒక సాంప్రదాయంగా పెట్టుకొంటూ వచ్చాము బడ్జెట్టు సెషన్ అయిపోయిన తరువాతే ప్రొరోగ్ చేయడం జరుగుతూఉంది ఆంధ్రలోనూ, ఆంధ్రప్రదేశంలోనూ కూడ అలాగే చేశాము

దానిప్రకారం గవర్నరుగారి ఉపన్యాసం మొన్న ఆగస్టు నెలలో అయిపోయింది కనుక అది VII Session ఇపుడు VIII Session అని అంటున్నారు Prorogue చేయకపోతే VII Session normal గా continue చేసేవాళ్ళము మనమిదివరకు adopt చేస్తున్న సాంప్రదాయం ప్రకారం మార్చిలో Budget Sittings conclude అయిన తర్వాత ఏప్రిల్ నెలలో prorogue చేసి July నెలలో గవర్నరుగారి ప్రసంగాన్ని చర్చించే నిమిత్తం శాసనసభను సమావేశ పరచడం జరుగుతూఉండేది కాని సెప్టెంబరు నెల ఆఖరువారంలో అనగా 28 లేక 29 వ తేదీన prorogue చేసినతర్వాత అక్టోబరు 1 వ తారీఖున ordinance జారీ చేశారు దీనినిబట్టి ప్రభుత్వానికి ఏదో motive వుందనే నా conclusion

మిస్టర్ స్పీకర్ Motive, conclusion అనే మాటలు వదలివేయండి సాంప్రదాయానికి వ్యతిరేకంగా చేశారని చెప్పారు అది చాలు ననుకుంటాను

శ్రీ పి. సుందరయ్య సాంప్రదాయానికి వ్యతిరేకంగా చేయడమే కాకుండా చట్టాన్ని Ordinance ద్వారా తెచ్చే నిమిత్తమే ఈ శాసనసభను prorogue చేశారనేది స్పష్టమౌతున్నది

శ్రీ వి బి రాజు ఇపుడు ఈ debate లో వచ్చిన points మూడు ఒక motive తో Legislature యొక్క business కు యిబ్బంది కల్గించడానికి ఏదైనా చేశారా ? అనేది మొదటిది రెండవది సాంప్రదాయానికి విరుద్ధంగా పోయినారా ? అని మూడవది Constitution యొక్క provisions ను ఏమైనా violate చేశారా అని Legislature business కు భంగము కలిగించ లేదు కనుక దీనిలో motive లేదు సభ adjourn అయినట్లయితే business continue అవుతుంది Prorogation అయితే మరల క్రొత్త business వస్తుంది. అందువల్ల Assembly కి ఎట్టి నష్టము కల్గించలేదనికూడా నేను భావిస్తున్నాను ఇక సాంప్రదాయమనేది ఎక్కడ lay down చేశారో తెలియదు దీనిని గురించి మొట్టమొదటిసారిగా చర్చిస్తున్నాను ఇటువంటి సాంప్రదాయముంటుందని కాని సాంప్రదాయాన్ని violate చేశామని కాని ప్రభుత్వానికి తెలియదు అటువంటి సాంప్రదాయం ఏదైనా Legislature నిర్ణయము చేసినట్లయితే తప్పకుండా భవిష్యత్తులో ప్రభుత్వము follow అవుతుంది

శ్రీ పి సుందరయ్య అధ్యక్షా, దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారు ఇక్కడికి రాలేదు

*Sri V B Raju* Please let me complete

శ్రీ పి సుందరయ్య వారికి తెలియదంటే ఒప్పుకుంటాను కాని గవర్నమెంటు కెందుకు తెలియదు ?

*Sri V B Raju* I am speaking on behalf of the Government

ఈ సాంప్రదాయం విషయమై చర్చ ఇపుడు మొట్టమొదటిసారిగా వస్తున్నది ఇంతకుముందు ఇటువంటి సాంప్రదాయము House లో వుందని చెప్పి బహుశా యీ వేళే తెలుస్తున్నదనుకుంటాను Members కు కూడా ఈ విషయం ఇంతకుముందు తెలియదని అనుకొంటాను. సాంప్రదాయం వుందని స్పీకరుగారు కూడా ఎపుడు హెచ్చరించలేదు Democracy లో written Constitution కాకుండా సాంప్రదాయం కూడా వుంటుంది. సాంప్రదాయాన్ని కూడా గౌరవిస్తాము మూడవది Constitution provision ఏదైతేవుందో దానిని violate చేయలేదు అనేది Constitutional Provision క్రిందనే యీ పని చేశాము తర్వాత ఏదో urgency వుంటేనే ordinance ను తీసుకురావలెను కాని కొద్దిరోజులలోనే House meet కాబోతున్నపుడు urgency లేనపుడు Ordinances తీసుకొనిరానక్కరలేదనే point ఉన్నది

ఖాదీ కమిషన్ వారు మనకు డబ్బు ఇస్తున్నారు ఆంధ్రలో ఖాదిబోర్డు లేదు తెలంగాణాలో ఖాదిబోర్డు వున్నది వారు direct గా function

చేస్తున్నారు మూడేండ్లు ఆలస్యమైనపుడు ఎంతో తొందరగా పనిచేయవలసి వుండెను "Better late than never" అందుచేత యీ financial year లో ఆ డబ్బు పోకుండా దానిని దృష్టిలో పెట్టుకొని ఆ డబ్బు కొరకు తొందరగా Ordinance ను జారీచేయవలసి వచ్చింది ఈ Ordinance అనేది ఏదైనా ఒక నెల లేక నెలపదిహేను రోజులు అములులో ఉంటుంది కాని Assembly ముందుకు తెచ్చి మన approval తీసుకోకపోతే automatic గా lapse అయి పోతుంది అందుచేత Assembly purview ను ఎక్కడకూడా తీసివేయడంలేదు ఇటువంటి urgency వుండడముచేత యీ Ordinance తీసుకొనిరాబడినది కాని మరి వేరే కారణంలేదు వేరే notice కూడా లేదు ప్రతివిషయంలో కూడా urgency వుంటుందని concerned Ministers కూడా చెప్పారు Urgency తప్ప మరొక కారణం లేదు

శ్రీ కె సుబ్బారావు అధ్యక్షా, Ordinance జారీచేసె అధికారము గవర్నరుకు వుంది అయితే ఎట్టి సందర్భంలో ఎందుకు ordinance issue చేయాలనేదే ప్రశ్న Khadi and Village Industries Board అనేది అంత అత్యావసరమైంది కాదు అది అవసరమే అయ్యేటట్లుగావుంటే మూడేండ్లవరకు మంత్రులు నిద్రపోయి వుండి ఇపుడు మాత్రమే Khadi and Village Industries Board ఉంటే చాల ఉపయోగమని Ordinance జారీచేయడం మంచిది కాదు గవర్నర్ గారి అధికారాన్ని ఇటువంటి పనికిరాని వ్యవహారాలకు దుర్వినియోగం చేయడము ధర్మమా అనేదే నా ప్రశ్న

శ్రీ ఎమ్ వెంకటరాజు సుబ్బారావుగారు చెప్పినట్లుగా Ordinance ఏదైనా ఉపద్రవము వచ్చినపుడో ఇంకా ఏదైనా అత్యవసర పరిస్థితుల లోనో ఉపయోగించవచ్చునే కాని పిచ్చుకమీద బ్రహ్మాస్త్రము ఉపయోగించి నట్లుగా ప్రతిదానికి చేతిలో వుందని అసెంబ్లీ meet కాబోయే ముందు Ordinance చేయడం మంచిదికాదు ఖద్దరు నిమిత్తం డబ్బు వస్తే ఎక్కడకూ పోదు Grant వస్తే రేపు ప్రొద్దున ఖర్చుకాదా బిల్లు తీసుకరావచ్చునుకదా Emergency ఏమిలేదు ఐతే వూరకే పిచ్చివాడు రాయి విసరినట్లుగా ప్రతిదాని మీద విసరుతారనే భావము కలిగించారు అది న్యాయమూకాదు, ధర్మమూ కాదు ఏదో చేశారనుకోండి ఇకముందైనా ఇటువంటి పనులు చేయకుండా జాగ్రత్తగా వుంటే బాగుంటుందని ప్రభుత్వానికి ఒక warning ఇచ్చి వారిని సరిచేయించండి

మిస్టర్ స్పీకర్ అన్ని పార్టీలవారు చెప్పారు దీని విషయంలో ఒకటి మాత్రం చెప్పవలసి యున్నది దీని విషయంలో point of order ఏమీలేదు. దీనిని గవర్నమెంటు దృష్టికి కాని House దృష్టికి కాని తీసుకరావడము తప్ప

అంతకంటె ప్రత్యేకంగా point of order ఏమీలేదు ఈ బిల్లు వద్దు అనడానికి వీలులేదు ఏదో Ordinance చేశారు Prorogue చేశారు అది బాగున్నదా ? సమంజసమా? న్యాయమా? అనేదానినిగురించి చర్చించాము ఇప్పుడేపో బిల్లులు వచ్చినవి బిల్లులు పెట్టడానికి వారికి అధికారముంది అయితే Assembly ని prorogue చేస్తే కొంత ఇబ్బందికూడా వుంది లేకపోలేదు Members పంపిన questions అన్నీ పోతాయి నోటీసులన్నీ పోతాయి మరల వారు వాటినన్నిటిని పంపించాలంటే తిరిగి type చేసుకోవలయును అందువల్ల మెంబర్లకు చాల inconvenience గా వుంటుంది అవసరముండి తప్పకుండా ప్రొరోగ్ చేయాలని చేస్తే తప్ప ఇతర సందర్భాలలో prorogue చేస్తే కొన్ని ఇబ్బందులు కలుగుతాయి ఇది స్పీకర్ యొక్క హక్కు గవర్నర్‌గారు ఎందుకు interfere కావాలి? 'unless there is a necessity ప్రొరోగ్ చేయడంవల్ల ఇబ్బంది కలుగుతుంది అని కూడా నేనుచెప్పెదను On behalf of the Assembly, I must assert the right of the Speaker అది Speaker గారి jurisdiction క్రిందకు వస్తుంది గవర్నర్‌గారు prorogue చేశారంటే special గా ఏదో కారణముండాలి. I take a serious view of the prorogation ప్రభుత్వానికి హక్కు వుంది అందువల్ల వారుకూడా serious గా తీసికొని అవసరమొచ్చినపుడే prorogue చేసుకోవాలి కాని వేరేవిధంగా చేయకూడదు మెంబర్ల ప్రశ్నలు వేలసంఖ్యలో ఉన్నవి అవన్నీ పోతాయి వాటికి జవాబులు లేకుండాపోతాయి. Speaker హక్కు తీసికొనిపోయి గవర్నర్‌గారికి యిస్తారా? Both these things have to be considered

"If the Governor is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action, he may promulgate such Ordinance as the circumstances appear to him to require "

ఏదో emergency కేసులో, గందరగోళముగా వున్నపుడు గవర్నరు ordinance issue చేయడము వుంటుంది కాని నా experience లో ఇంత వరకు ఇటువంటి మామూలు వాటికి ordinance చేయడం ఎరుగను మామూలివే ఇవి

*Sri V B. Raju* Sir, whether the Governor has felt the necessity of an emergency or otherwise, is it for comment and discussion in this House?

*Mr Speaker*. Yes, because he is advised by the Ministry.

20 సారులు చెప్పాము The Governor does not come into the

picture He is a Constitutional Governor, and therefore, the Ministry is responsible, therefore, we have to talk about the Ministry that advised him అందుకే question లేదు

*Sri K Venkata Rao* It is all right as *obiter dicta.* Everybody knows that the Government is responsible and that the Governor is not responsible. I entirely agree with that, but when the Government itself feels that a particular thing should be done, it is within the discretion of the Government That should also be considered and in this present case, I submit that there is an immediate necessity The fact is that unless there is a statutory body, lakhs of rupees pending with the Government of India would not be disbursed As a matter of fact, we were ourselves very much concerned whether we should issue an Ordinance, it took us one or two hours to decide, the importance was, the constitution of a statutory board, because unfortunately under the present circumstances the Government of India were not prepared to disburse the money through the Khadi Board and the State was losing about 50 or 60 lakhs of rupees Therefore, we thought that in the emergent circumstances something must be done Therefore, the Ordinance came. It was considered an emergent circumstance We do not take pleasure to rule the State with Ordinance, we want to rule it with the approval of the Assembly. Therefore, with all the responsibility at our command and the need of the emergency, of taking action in the interests of the State as a whole, we were led to issue the Ordinance. In these circumstances, you should see that the Bill is taken into consideration

*Mr Speaker* Yes The Bill has to be taken into consideration అవునా ప్రశ్న Just as the Governor follows the advice of the Ministry, the Ministry is responsible to the Legislature You cannot over-ride the opinion of the Legislature In the Assembly, the majority opinion seems to be that it is not properly done Therefore, you please take note of it and act according to the general opinion of the Assembly

*Sri K. Venkata Rao* Did the Assembly record any opinion whether it is proper or not? Then it is a matter of confidence

*Mr Speaker:* I do not attribute motives to you, I do not question your bonafides or innocent spirit

ఇప్పుడు prorogue చేయవలసిన అవసరం ఏమివచ్చింది? Sales Tax Bill, Weights and Measures Bill, Khadi and Village Industries Bill, Hyderabad Muncipal Corporation Bill, మొదలైనవాటికి Ordinances జారీచేయవలసిన అవసరం ఏమిటి? Extraordinary circumstances లో తప్ప Ordinance చేయవద్దని వుంది

కె వెంకటరావు 'That the Government acted improperly అని చెప్పడం జరిగింది

*(Cries of 'Yes' from the Opposition benches)*

*Sri R Lakshminarasimham Dora* Mr. Speaker, Sir, on a point of order Are we discussing any point of order or is there any motion before us?

*Mr Speaker* No point of order

*Sri R Lakshminarasimham Dora* Nor a Motion.

*Mr Speaker* Yes, nor a Motion. It is Monly an expression of opinion of the Assembly

*Sri K Venkata Rao* No, Sir If it is a decision of the Assembly, I would like to challenge a division I cannot take it lying down that it is improper on the part of Government

*Sri R Lakshminarasimham Dora*. There can be expression of opinion only on a Motion. There is no Motion before the House

**Mr Speaker* Besides, the hon. Revenue Minister has no right to challenge the words of the Speaker, he can only submit.

*Sri K. Venkata Rao* I said, Sir, 'I submit' I am only saying that if it is the opinion of the Speaker and it is an advice thrown by him, naturally with all respect due to the Chair, we are prepared to do it But when it is mentioned that in the opinion of the House, the act of the Government is improper, where is the

protection ? Our protection is the Assembly and, therefore, if the Assembly thinks it is improper, naturally we have to quit or satisfy the House about the propriety

*Mr Speaker* I have not said that the House passed a Motion

అయినా 'improper' అనగానే no confidence అవుతుందా ? 'బాగుగా లేదు' అని అన్నాము

శ్రీ కె వెంకటరావు 'Improper' అనే కాదు అంతకంటె strong word ను use చేయండి That is your right I am only taking objection if it is said that in the opinion of the House it is improper

మిస్టర్ స్పీకర్ I have not used it in a technical sense, 'ఇపుడు prorogue చేయకపోతే తొందర ఏమి వచ్చింది' అని ఈ House feel అవుతున్నది It is only an advice

*Sri K Venkata Rao* Your advice is acceptable Sir.

మిస్టర్ స్పీకర్ ఈ Ordinance issue చేయడము విషయములో "That circumstances exist which render it necessary for him to take immediate action " అనేది వివరించమని చెప్పినాను కాని మీమీద నేను strictures pass చేయడములేదు I never question your motive ఈ prorogation కి తొందర ఏమి వచ్చింది ? ఏదో extraordinary circumstances లో తప్ప ఇపుడు అంత తొందర ఏమివచ్చింది ? అని చెప్పాను

శ్రీ కె వెంకటరావు అది కాదనము

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు ఇది House opinion కాదు ఏదో మాకు తోచింది మేము చెప్పాము Advice ఇస్తున్నామని మీరు అన్నారు ఇకమీదనయినా దానికి time waste చేయవద్దని మనవిచేస్తున్నాను

*Mr Speaker* I would advise you to note the dissatisfaction of the hon. Members with regard to particular things. I would only draw the attention of the Ministry to it

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు (నరసపట్నం - జనరల్) అధ్యక్షా, మనం సంసార పక్షముగా కార్యక్రమము నడిపించుకొనడము మంచిది కదా అని అడుగుతున్నాను

మిస్టర్ స్పీకర్ ఏమి సంపాదించి ... expression ... Legal గానే జరుగుతున్నది ... విధానాలను ... చెప్పిన ... నేను మంత్రివర్గం యొక్క దృష్టికి తెచ్చాను

శ్రీ కె సుబ్బారావు "సంపాదించి ..." అంటే ... అర్థము ... దాని అర్థమేమో చెప్పమనండి

*Mr Speaker* That is not the point The House has expressed various opinions and I draw the attention of the Ministry to them I agree with the majority opinion expressed by those Members who have already spoken

*An hon Member* Majority opinion ...

మిస్టర్ స్పీకర్ అయితే majority opinion అనగా I agree with the opinions expressed by the Members ... నుంచి ... లేదు Ministry మీద strictures pass చేస్తున్నానని ... prorogue చేయకుండా వుంటే బాగుండునేమోనని చెప్పాను

శ్రీ పి సుందరయ్య ఇంకా ... ఉన్నది

"The Ordinance shall be placed on the Table as soon as possible"

మిస్టర్ స్పీకర్ అవన్నీ ఉన్నవి ఆర్డినెన్సులు సంబంధించినవి మొదటి రోజునే యిక్కడ రావాలి ఇవన్నీ ఆలోచించమని మంత్రివర్గం దృష్టికి తెస్తున్నాను మొదటి రోజునే టేబుల్ మీద పెట్టాలని చెప్పాను

శ్రీ పి సుందరయ్య మొదటి రోజున టేబుల్ మీద పెట్టని ... పోవడం తప్పు

మిస్టర్ స్పీకర్ తప్పు అనే ప్రశ్న కాదు. ఏమి ... అనుకున్నారో! I am not going into all those things.

మొదటి రోజునే టేబుల్ మీద పెట్టుట మంచిది, న్యాయం.

Now we will take up the Evacuee Interest (Separation) Madras Supplementary (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958.

(*Mr Deputy Speaker in the Chair*)

*Evacuee Interest (Separation) Madras Supplementary (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958*

*Sri K Venkata Rao* I beg to move

"That the Evacuee Interest (Separation) Madras Supplementary (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a first time "

*Mr Deputy Speaker* Motion moved

శ్రీ కె వెంకటరావు ఇది చాలా formal Bill ఏవిధమైన అమెండ్ మెంట్సు practical గా చేయకుండ అక్కడ, యిక్కడ ఉన్న విషయాలను గురించి procedural గా తీసుకురావడమైనది ఈ objects and reasons లో చెప్పిన విషయం చాల simple

శ్రీ కె వెంకటరావు ఈ బందెలదొడ్ల గోడలు కూడ ఎత్తుగా వుండవు నెత్తిమీద పాక వుండదు పశువులు బాధపడుచున్నమాట నిజమే కాని వాటిని వెంటనే తీసుకొనివెడతారు కనుక అంత ఇబ్బంది లేదని ఇదివరకు అనుకొనే వాండ్లు ఇపుడు వాటిమీద వచ్చిన ఆదాయమును ఖర్చుపెట్టి వాటికి సౌకర్యము కలుగజేయడమనేది న్యాయంగా వుంది దానికి Act ను amend చేయ నక్కరలేదు దానికి కావలసిన చర్య ప్రభుత్వము తీసుకుంటుందని మనవి చేస్తున్నాను

శ్రీ యస్ వేమయ్య ఇప్పుడున్న amendments చాల ముఖ్యమైనవి ఎందుకంటే పాడిపశువులను కాని గొఱ్ఱెలు మేకలనుకాని పాలుపితకడమనేది యీ Act లో లేదు గ్రామమునసబు ఎటులైనా చేసుకోవచ్చును Accounts లో తీసుకురావడానికి ఎక్కడా scope లేదు తీసుకురమ్మని ఎక్కడా కనబడ లేదు అటువంటిదివుంటే చెప్పినట్లైన బాగుంటుందని మనవిచేస్తున్నాను అందువల్ల దానికి సంబంధించి amendments ఇచ్చాను అదికాకుండా 20 పశువులు పట్టే దొడ్డిలో 100 పశువులు పెట్టినట్లైతే అది ఎటులవుంటుందో తమరే ఊహించుకోవచ్చును Specific గా ఇన్ని square yards కు ఇన్ని పశువులు

దొడ్డిలో వుండాలనేదేమిలేదు అందువల్ల వారిష్టమువచ్చినట్లు తోలుకున్నారు 4 square yards కు ఒక పశువు వుండాలని ఒక amendment యిచ్చాను ఆ ప్రకారంగా వారు అంగీకరించాలని మనవిచేస్తున్నాను అంగీకరించకుండా వారు తోలినవెంటనే కొన్నిపశువులు పోట్లాడుకోవడము జరుగుతుంది ఎక్కువగా పొడుచుకొని అవి చనిపోవడముకూడా సంభవిస్తుంది అటువంటి పొడిచే పశువులను రసీదు యివ్వకముందే 15 నిమిషాలలో ఇంకొక దొడ్డికి తీసుక వెళ్ళినట్లైతే పశువులకు నష్టమురాకుండా వుంటుందని మరొక సవరణ ద్వారా అడుగుచున్నాను ఈ సవరణ చాల సబబుగావున్నది ఈ రెండింటిని అంగీకరించాలని మంత్రిగారిని కోరుచున్నాను

శ్రీ కె వెంకటరావు అన్ని క్లాజులూ యిూ పొందుపర్చబడ్డ మరమ్మతునుగురించే వున్నవి ఇపుడున్న Act ను amend చేయవలసిన అవసరము ఏర్పడితే పంచాయితీబోర్డులకు transfer చేసిన సర్వీసు అన్ని క్లాజులకు suitable amendments పెట్టడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను ఇపుడు ఇది simple integration మాత్రమే కనుక ఇపుడది అవసరములేదు Immediate గా examine చేయించి యీ points ప్రకారం Act ను amend చేయాలో లేకపోతే Panchayat Boards కు అప్పజెప్పివేస్తే వారే చూచుకుంటారో ఇదంతా నిర్ణయించుకొని సర్దుబాటుచేసుకుంటామని మనవి చేస్తున్నాను

*Sri S Vemayya* I beg leave of the House to withdraw my amendment

(The amendment was, by leave of the House withdrawn.)

*Mr. Deputy Speaker*: The question is

"That Clause 6 do stand part of the Bill."

The motion was adopted

Clause 6 was added to the Bill.

*Clauses 7 and 8*

*Mr Deputy Speaker* The question is

"That Clause 7 and 8 do stand part of the Bill"

The motion was adopted

Clause 7 and 8 were added to the Bill

*Short Title, Extent and Commencement*

*Mr. Deputy Speaker* The question is

"That Short Title, Extent and Commencement do stand part of the Bill."

The motion was adopted

Short title, extent and commencement were added to the Bill

*Preamble*

*Mr Deputy Speaker* The question is

"That the Preamble do stand part of the Bill"

The motion was adopted

The Preamble was added to the Bill

*Sri K Venkata Rao* I beg to move

"That the Cattle Trespass (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a third time and passed"

శ్రీ కె కోటిరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) అధ్యక్షా, ఈ బిల్లును support చేస్తూ ఒక్క విషయమును మంత్రిగారి దృష్టికి తీసుకురావాలని మాట్లాడ దలచుకున్నాను ఈ విషయం చాల ముఖ్యమైనది దీనిని గురించి చాల దీర్ఘంగా ఆలోచన చేయవలసి వుంటుంది చాలకాలమునుంచి రైతులు యీ పశువుల అక్రమ ప్రవేశమువల్ల చాల బాధపడుతున్నారు వారిలో నేనుకూడ ఒకడిని ఈ poundage ఏమి అంత హెచ్చుగాలేదు ఈ పశువులు పొలములలో మేసి అనుభవించే లాభముకంటే యీ poundage ఎక్కువ వుండదనే నా అభిప్రాయం కొంతమంది దురుద్దేశముతో పొలములో అక్రమంగా మేయ డానికి పశువులను వదలిపెట్టెదరు ఏదో ఎప్పుడైనా పొరపాటున వచ్చినట్లయితే దానిని మనము అంతగా గమనించవలసిన అవసరములేదు కాని గ్రామాలలో కొంతమంది దురుద్దేశముతో కూడ పశువులను వదలివేస్తున్నారు

ముఖ్యముగా రాత్రిపూట ఏదో మేసి వస్తాయితే అనే ఉద్దేశముతో ఎదలి వేస్తారు కొన్నిచోట్ల దొంగ ఆవులు వుంటాయి వాటిపేరు దొంగ ఆవులు సామాన్యమైన కంచెలనుకూడ దాటివేస్తాయి నా స్వంత అనుభవము మీద ఈ విషయము చెప్పవలసివస్తున్నది. కడపలో ఒకప్పుడు నా ఇంటి సమీపములో వున్న 2,8 ఎకరముల భూమిని 10 సంవత్సరముల lease కు తీసుకొంటిని

పంటకూడ పెట్టాను పెద్దకంచె వేయించాను ఈ కంచె కొరకు 40 నుంచి 50 రూ వరకు ఖర్చు అయివుంటుంది ఏ.కె. పంపన్నగారు [illegible] వచ్చి రాత్రిపూటల్లో మేసి పంటనన్నీ పాడుచేసినవి [illegible] చేత వదలివేశాను గ్రామాల్లో అప్పుడప్పుడు ఇటువంటివి జరుగుతూవుంటుంది ఈ పశువుల అక్రమ ప్రవేశమును నిరోధించాలని చాల కాలముగా [illegible] వున్నది చాలమంది అప్పుడుకూడ suggestions ఇచ్చి వున్నారు అవన్నీ record రూపములో వుండవచ్చు ఈ విషయములో [illegible] శ్రద్ధ తీసుకొనగలరని ఆశిస్తున్నాను పశువులు వచ్చి [illegible] వాటని Pound కు తీసుకొనవెళ్ళారు [illegible] Civil Court లో దావా దాఖలు చేసి damage క్రింద suit file చేసి [illegible] వచ్చును గ్రామాలలో [illegible] సంగతి నాకు తెలిసినంతవరకు చాల తక్కువ ఈ pounds ను [illegible] లాభం ప్రభుత్వము పొందిన బాగుంటుంది [illegible] పశువుల అక్రమమైన మేతకు వుంటున్నా ఉదేవనిగా పెట్టుకొన్నవాడు [illegible] తీసుకొనవలయును దానికి fine వేసే అధికారము [illegible] fine వేసే provision మన Act లో పెడితే బాగుంటుందని మంత్రిగారికి [illegible] వస్తూ విరమిస్తున్నాను

శ్రీ యస్ వేమయ్య అధ్యక్షా, తెలంగాణాలో [illegible] వున్నవి? ఇపుడు ఆంధ్రప్రదేశ్ లో రేట్లు ఎక్కువవున్నవి వాటిలో ఎక్కువ [illegible] రేటును అమలు జరుపడానికి ఆలోచించ వలెనని తెలియచేస్తూ విరమిస్తున్నాను

శ్రీ యల్ లక్ష్మణదాసు ఇది integration Bill గనుక్క దీనిని గురించి చర్చించవలసిన అక్కరలేదని ఊరుకొన్నాను, కోటిరెడ్డిగారు చెప్పినట్లు చాల విషయములు practical గా వున్నవి కొత్తగా Act మార్చుతున్నాము పశువులకు పశువులదొడ్డి అని ఏర్పరిస్తే వాటికి మేత, నీరుపెట్టే ఏర్పాట్లు చేయవలసి వుంటుంది గవర్నమెంటుకు ఖర్చుఅయ్యేపని ఇది. అందుచేత పశువులు చేలలో పడినపుడు అవి ఎవరివో note చేసుకొని వాటిని విడిచిపెట్టి పశువుల యజమానికి జుల్మానా వేసేపద్ధతిలో Act ను సవరించుకొంటే బాగుంటుంది దీనివలన పశువులను పెంచుకొనేవారు జాగ్రత్తగా వుంటారు

శ్రీ కె. వెంకటరావు , వారుచెప్పినట్లు ఎద్దుమీదైన fine వేసినా, ఆవుమీదైన fine వేసినా ఇచ్చుకోవలసినవారు దాని యజమానులే It makes very little difference బందెలదొడ్డియొక్క వ్యవహారము పంచాయితీలకు వదలిపెట్టడం

అనే నిర్ణయం తీసుకొంటే fundamental గా procedure ను revise చేయవలసి వస్తుంది ముందర ఆ నిర్ణయం తీసుకొనిన తరువాత దానిని ఏ రకముగా సర్దుతే బాగుంటుందన్న విషయము తీసుకొనవచ్చు అవసరమయితే శాసన సభముందుకు తీసుకొనివచ్చి చర్యతీసుకొనడం జరుగుతుంది క్రొత్త రేట్లకు సమయము రాలేదు శాసనం pass అయిన తరువాత వస్తుంది వచ్చినపుడు పశువుకు అనుకూలమైన రేటునే వేయడానికి ప్రయత్నము చేస్తామని మనవి చేస్తున్నాను

*Mr Deputy Speaker* The question is

"That the Cattle Tresspass (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a third time and passed"

The motion was adopted

## *The Andhra Pradesh Khadi and Village Industries Board Bill, 1958*

*Sri A Bhagawanta Rao* I beg to move

"That the Andhra Pradesh Khadi and Village Industries Board Bill, 1958, be read a first time."

*Mr. Deputy Speaker* Motion moved

శ్రీ ఎ భగవంతరావు ఈ బిల్లును ప్రవేశపెడుతూ, గౌరవసభ్యులు లోగడ చేసిన ఉపన్యాసములలోని విషయాలను గురించి మాట్లాడదలచుకొన్నాను ఈ బిల్లును ordinance రూపములో తీసుకొనివచ్చే అవసరము ఎందుకు కలిగింది అన్న ప్రశ్నకు తావులేదనే చెప్పవలసివస్తుంది ది 1-10-58 న Weights and Measures బిల్లు తీసుకొనిరావలసిన అత్యావసరము వుందికాబట్టి, Assembly prorogue అయివుంది కాబట్టి, తిరిగి Assembly సమావేశమగుటకు లోపలనే తీసుకొనివస్తే మంచిదనే ఉద్దేశ్యముతో ఈ ordinance తీసుకొనిరాబడింది Assembly కి వచ్చిన తరువాత ఈ బిల్లును ప్రవేశపెట్టిన మంచిదా అన్నదానిమీద చర్చ జరిగింది మేము చర్చించుకున్నాము ఇది ordinance రూపములో రావడానికి ప్రత్యేకముగా శాసనసభను prorogue చేయలేదు ఈ లోపల ఈ ordinance తెచ్చివుంటే 1958-59 లో కొన్ని funds వినియోగము చేసుకొనడానికి, Board constitute చేసి, meeting జరుపుకొని funds disbursement చేసుకొనడానికి, 58-59 లో కొంత funds వినియోగము చేసుకోడానికి 1959-60 సంవత్సరానికి ఇంతకంటె

ఎక్కువ డబ్బును All India Khadi Board నుంచి సంపాదించడానికి అవకాశం వుంటుందనే ఉద్దేశ్యముతో Assembly prorogue అయిన కాలములో దీనిని ordinance రూపములో తీసుకొనిరావడము జరిగింది ఈ బిల్లును ప్రవేశపెట్టడము ఎవరికి నష్టం కలుగజేయుటకు కాదు ఇది గౌరవ సభ్యులందరికి తెలుసు Statutory Board ను constitute చేయడానికి మాత్రమే ఉద్దేశింపబడింది All India Khadi Board వారు యిచ్చే డబ్బును త్వరగా వినియోగించుకొనడానికి మార్గాలను కనుగొనడానికి ఉద్దేశింపబడింది ఎవరియొక్క interests ను గీసివేయడానికి గాని, మార్చివేయడానికి గాని ఉద్దేశింపబడిన బిల్లు కాదు ఎక్కువ డబ్బును All India Khadi Board నుంచి తీసుకొని ఖర్చుపెట్టడానికి వీలుగా వుంటుందనే ఉద్దేశ్యముతో Assembly prorogue అయిన కాలములో ఈ బిల్లును తీసుకొనిరావడము జరిగిందని ఈ బిల్లుకు సంబంధించినంతవరకు సభ్యులకు చెప్పదలచుకొన్నాను

ఆర్డినెన్సు వచ్చిన తరువాత పోయిన నెల 27 వ తేదీన బోర్డు ప్రథమ సమావేశము జరిగినది శ్రీ వి యల్ మెహతాగారు ప్రారంభం చేశారు ఆ సమావేశములో ఒక తీర్మానం చేశారు

"To conduct survey or assess potentialities of cottage and village industries and the scope for their development with a view to promote such industries for the purpose of eliminating unemployment" అనేదాని క్రింద మన ఆంధ్రప్రదేశ్‌లో Village Industries కు సంబంధించి, ఏ ఏ పరిశ్రమలు Village Industries గా ఉండటానికి అవకాశం ఉన్నటో, అభివృద్ధి చేయడానికి అవకాశం ఉన్నదో, potentialities ఉన్నవో assess చేయడానికి ఒక కమిటీని వేయుటకు బోర్డు తరఫున నిర్ణయం తీసుకొనుట జరిగింది ఈ applications ను అల్ ఇండియా ఖాదీ కమిషన్ వారికి తొందరగా forward చేసి డబ్బు తెచ్చి ఖర్చుపెట్టడానికి చైర్మన్ గారికి అధికారం యిస్తూ తీర్మానం చేశారు

ఇక్కడ మనరాష్ట్రములో పరిశ్రమలను develop చేయుటకు అవకాశం ఉన్నదనే ధోరణిలో ఈ prorogue అయిన కాలములో ఈ consideration వచ్చింది కాబట్టి తీసుకువచ్చామే గాని ప్రత్యేకంగా వేరే ఉద్దేశం లేదు.

శ్రీ బి ఎల్లారెడ్డి (బుగ్గారం) మధ్యలో ఉన్నది అయిదురోజులే కదా ?

శ్రీ ఎ భగవంతరావు ఇది అయిదు రోజులకు ఉద్దేశించిన బిల్లు కాదు. అది వేరే బిల్లు సుందరయ్యగారికి తెలుసు ఇది నవంబరు 3 కే issue చేసిన

బిల్లు నేనుచెప్పిన ఉద్దేశం ప్రకారం ఈ లోపల, ఎవరి interests చెడటంలేదు Constitute చేసిన బోర్డు ప్రథమ సమావేశమో, ద్వితీయ సమావేశమో జరుపు కొని, ఉన్న funds ను వినియోగించుకొనుటకు నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో మాత్రమే ఈ బిల్లు ఆర్డినెన్సుగా తీసుకురావడం జరిగింది గాని అంతకన్న వేరే ఏమీలేదు

మన రాష్ట్రములో ఖాదీ, గ్రామ పరిశ్రమలు అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది శాసనసభ్యులు, అనుభవజ్ఞులు ఎవరేమి సలహాలు చెప్పినా స్వీకరించి ఆ Statutary Board ద్వారా ప్రయత్నించడానికి సిద్ధముగాఉన్నాము ఈ ఖాదీ బోర్డు తరఫున కార్యక్రమము నిర్వర్తించే సంస్థలు Trusts & Registered Institutions మాత్రమె ఇప్పుడిప్పుడు Industrial Co-operatives ద్వారా కూడ ఈ కార్యక్రమమును నిర్వర్తించాలని ప్రయత్నం జరుగుతున్నది Trusts and Registered Institutions ద్వారా జరుగుతున్న కార్యక్రమంపైన వాటి activities, accounts, check చేసే control యిదివరకు యీ Statutory Board కు లేకుండెను దానికి తగిన సూచనలు సభ్యులు యివ్వాలని కోరు తున్నాను ఆల్ ఇండియా ఖాదీ కమీషనువారు పూనా సమావేశములో యీ Trusts and Registered Institutions స్టేటు యొక్క Statutory Board కంట్రోలు క్రింద ఉండడానికి ప్రయత్నంచేయాలని ఒకతీర్మానం చేశారు కో-ఆపరేటివు సొసైటీల రిజిస్ట్రేషను విషయములో కొంత ఆలస్యము జరుగు తున్నదనే ఆందోళన ఉన్నందువలన ఆలస్యములేకుండా చేయుటకు industria co operatives యొక్క రిజిస్ట్రేషను Industries Department ద్వారా జరగా లని నిర్ణయం తీసుకొన్నాము ఇప్పుడు దీనిక్రింద జరిగే కార్యక్రమము Trusts ద్వారా Registered Institutions ద్వారా Co-operative Societies ద్వారా తొందరగా జరిగే ప్రయత్నం జరుగుతుంది

ఈ బిల్లులో యింకొక ముఖ్యవిషయం Village Industries యొక్క నిర్వచనం ఆల్ ఇండియా ఖాదీ కమిషన్‌వారు Village Industries గా 13 పరిశ్రమలు మాత్రమే ఖాదీ పరిశ్రమగాక enume rate చేసి ఉన్నారు అయితే ఆయా రాష్ట్ర పరిస్థితులనుబట్టి చూస్తే వారుచెప్పిన 13 పరిశ్రమలు మాత్రమే గాక ఇంకా కొన్నిపరిశ్రమలు ఉండవచ్చును అవి వారి దృష్టిలోకి రాకపో వచ్చును అటువంటి పరిశ్రమలనుకూడ Village Industries గా declare చేయవలసిన అగత్యం, అవసరం ఉందనే ఉద్దేశంతో యిక్కడ చేర్చాము

'Village Industries' means all or any of the industries which form the normal occupation, whether

whole time or part time, of any class of the rural population of the State and includes any other industry which the Government may, of their own motion or on the recommendation of the Board, declare by notification to be a village industry for the purposes of this Act

బోర్డువారు రికమెండు చేస్తేగాని, గవర్నమెంటు గాని కొన్ని పరిశ్రమలను Village Industries గా పరిగణించవచ్చునని యుండుటలో సమోదు చేయబడింది ఈ కార్యక్రమాన్ని నిర్వర్తించేందుకు ఈ పరిశ్రమలకు సంబంధించి చాల అనుభవం గలవారు, అటువంటి సంస్థలను నిర్వహిస్తున్నవారు ఎవరైనా బోర్డు సభ్యులుగా వారి సలహాలు సూచనలు అవసరమని అనుకొన్నప్పుడు (Temporary Association of Persons) వారిని తీసుకొనే అవకాశం కల్పించాము ఈ బోర్డు నిర్వహణలో allocation of funds to various industries ఆల్ ఇండియా ఖాదీ కమిషన్ వారు నిర్ణయించి పంపుటచే, వారు నిర్ణయించి పంపిన pattern of assistance కు మించిగాని, యింకొక విధంగా భిన్నంగా గాని యీ Statutory Board వారు ఖర్చు పెట్టడానికి అవకాశం లేదని గౌరవ సభ్యులందరకు తెలుసుననుకుంటాను ఈ సందర్భంలో యిప్పుడు మనం దృష్టి పెట్టుకోవాలి మన రాష్ట్రంలో tanning industry ప్రాముఖ్యం ఎక్కువ ఉన్నదని అనుకుంటే ఆల్ ఇండియా బోర్డువారు దానికి ఎక్కువ ప్రాముఖ్యత pattern of assistance లో యివ్వక పోవచ్చును అటువంటప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముగాని, Statutory Board వారుగాని మన రాష్ట్రములో tanning industry ఎక్కువ ప్రముఖపాత్ర వహిస్తున్నది కాబట్టి మీరు allot చేసిన సొమ్ములో కొంత specific గా allocation చేయాలని కోరేందుకు యిదివరకు లేదు ఆ రకంగా ఆల్ ఇండియావారిని కోరే అవకాశం యిందులో కల్పించియున్నాము ఈ విషయములన్నీ మనసులో పెట్టుకొని సభ్యులు ఈ Village Industries కు సంబంధించి తగిన సూచనలు యివ్వవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ జి ఎల్లమందారెడ్డి (కనిగిరి) బోర్డు మెంబర్లు పేర్లు చెప్పమని కోరుతున్నాను

శ్రీ ఎ భగవంతరావు ఆ నోటీసు చేయలేదు నావద్ద లేదు అయినా చెబుతాను

శ్రీ యస్ నాగిప్ప . కర్నూలు
శ్రీ యస్ రాధాకృష్ణయ్య . మదనపల్లి

| | |
|---|---|
| శ్రీ యన్ వెంకయ్య | తూర్పు గోదావరి |
| శ్రీ బండారు వందనం | గుంటూరు |
| శ్రీ అన్నం ఆదినారాయణ | గుంటూరు |
| శ్రీ టి సాంబయ్య | సికింద్రాబాద్ |
| శ్రీ యస్ ఆర్ వెంకటేశం | సికింద్రాబాద్ |
| శ్రీమతి ముల్పూరు చుక్కమ్మ | ప గోదావరి |
| శ్రీ రామలింగా రెడ్డి | కర్నూలు |
| శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యం | తూర్పు కృష్ణ |

శ్రీ జి ఎల్లమందా రెడ్డి అధ్యక్షా, మంత్రిగారు చెప్పినది, ఇంతకుముందు సభ్యులు చెప్పిన విషయాలను బలపర్చేటట్లుగా ఉన్నది సభ్యులు వెల్లడించిన అనుమానాలను తీర్చటానికి మంత్రిగారి సమాధానం తోడ్పడలేదు పైగా సందేహం ఇంకా పెరిగింది ఏదో ఆర్డినెన్సు చేశాము కాబట్టి, ఆ సందర్భంలో ఇది ఇష్యూ చేశామని మంత్రిగారు చెప్పటం సమంజసంగా లేదు ఈ బోర్డుకు సంబంధించిన వ్యవహారాన్ని మన అసెంబ్లీ ముందుకు తీసుకురావలసి ఉన్నది అప్పుడు ఆ బోర్డులో ఎవరెవరిని గవర్నమెంటు ఎపాయింట్ చేయాలనే విషయం తప్పకుండా యీ హౌవుస్ ముందుకు వస్తుంది ఎలాంటి మనుష్యులను నామినేట్ చేయాలి - అనే విషయాలు ఇక్కడ చర్చలలో వస్తాయి కాని ఆ విధంగా ప్రభుత్వం చేయకుండా, తన ఇష్టంవచ్చినట్లు మెంబర్సును నామినేట్ చేయటం జరిగింది ఈ హౌస్ యొక్క దృష్టికి తేకుండా, ఇక్కడ సభ్యులకు తెలియకుండా ఈ బోర్డులో మెంబర్సును ప్రభుత్వం తన ఇష్టంవచ్చినట్లు నామినేట్ చేసింది ఈ బోర్డులో ఇంత తొందరగా మెంబర్సును నామినేట్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఆవిధంగా మెంబర్సును త్వరగా నామినేట్ చేయకపోతే సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే ఫండ్స్ లేప్స్ అవుతాయా? ఈ ఐదు రోజులలో మనం మెంబర్సులిస్టు పంపించకపోతే మన రాష్ట్రమునకు వచ్చే ఫండ్స్ రాకుండా నిలబడిపోతున్నాయా? వీటికి సమాధానాలు మంత్రిగారు చెప్పలేకపోయారు. ఆ బోర్డు ఎమర్జెంట్‌గా మీట్ అయి, చేసిన ఘనకార్యాలు ఏమిటి? మన రాష్ట్రంలో ఏ ఏ పరిశ్రమ లున్నాయో, సర్వేచేయాటానికి ఒక సబ్ కమిటీని వేశారు వారు అర్జెంట్‌గా మీట్ అయి చేసిన ఘనకార్యము ఇది ఇంతకంటే హాస్యాస్పదమైన విషయం ఇంకొకటి కనుపించదు మన రాష్ట్రంలో ఖాదీ ఇండస్ట్రీ, ఆయిల్ ఇండస్ట్రీ, సోప్ ఇండస్ట్రీలు ఎన్నో ఉన్నవి వీటినిగురించి ఇంత అర్జెంటుగా కమిటీని వేయవలసిన పనిలేదు ఇది అంత ముఖ్యమైనపని కాదు ఈ బోర్డు ఇంత అర్జెంటుగా మీట్ అయి చేయవలసిందేమిటి? కేంద్ర

ప్రభుత్వంనుండి ఇంకా ఎక్కువగా ఫండ్స్ [illegible] అర్జంట్ గా మీట్ అయి చెయవలసినవని [illegible] కాదు ప్రత్యేకంగా ఈ బోర్డుకు [illegible] అవుతుంది ఇటువంట బోర్డును నిర్మిస్తున్నప్పుడు [illegible] సక్రమంగా చర్చ జరగటానికి అవకాశం ఇవ్వలేదు [illegible] చేయాలని చట్టంలో చెప్పబడింది ప్రభుత్వం ఎవరిని [illegible] ప్రభుత్వం ఇష్టంవచ్చిన వారిని, మంత్రిగారి [illegible] చేయటం జరుగుతున్నది ఖాదీ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన [illegible] ఆయిల్ ఇండస్ట్రీస్ తెలిసినవారు ఉండగా, [illegible] చేసిందాఅంటే లేదు [illegible] ప్రకారంగా ప్రభుత్వం నామినేట్ చేసిందా [illegible] నామినేట్ చేసిందా ?—అన్నది మనం ఆలోచించాలి [illegible] చేయబడింది కాబట్టి, ప్రభుత్వము [illegible] వారిని వేయటం ఏమాత్రం సమంజసంగాలేదు ప్రభుత్వం [illegible] బలపర్చుకొనుటకు, [illegible] వ్యక్తులను నామినేట్ [illegible] కాదు మంత్రిగారు కొన్ని పేర్లు చెలవిచ్చారు [illegible] ధించినవారు, ఖాదీని చాలా కాలంనుండి [illegible] ఇంకా ఎవరూ లేరా ? [illegible] అని అడుగు తున్నాను. "మా పరిపాలనలో ధర్మం [illegible] నడుస్తోంది హరిశ్చంద్రుని ఇంటిప్రక్కనే [illegible]" అని ప్రభుత్వం [illegible] లిస్టు తయారుచేసేటప్పుడు, ప్రభుత్వపక్షమునకు [illegible] వారనే అన్ని [illegible] లలో వేయటం జరుగుతున్నది మంత్రిగారు "మేము [illegible] బట్టి పోతున్నాము" అని చెబుతున్నారు ఖాదీ వ్యవహారం తెలిసినవారు ప్రతిపక్షానికి సంబంధించినవారు [illegible] ఉన్నారు, కాని, ప్రభుత్వం [illegible] ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని [illegible] నామినేట్ చేస్తున్న దనేది స్పష్టము అవుతున్నది ఖాదీ పరిశ్రమకు సంబంధించి, దానిమీద బ్రతికేవారు అనేకమంది ఉన్నారు అటువంటిదానికి సంబంధించి బోర్డు నిర్మి స్తున్నప్పుడు, దానిని [illegible] దానిపైన చర్చ జరగటం, ప్రతిపక్షాలను [illegible] సలహాలను తీసు కోవటం జరగవలసి ఉన్నది ఆ విధంగా [illegible] ఆలోచించి వ్యవహారం చేసినట్లయితే బాగుండేది కాని ప్రభుత్వం [illegible] ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించింది మంత్రిగారు [illegible] విన్న

తరువాత, మన అనుమానం ఇంకా బలపడింది ఆ బోర్డులో ఎటువంటివారు మెంబర్సుగా ఉండాలి, ఏ రకంగా అందులో మెంబర్సును నియమించాలి? దానికి సంబంధించిన నిబంధనలు లేవు ప్రభుత్వం వారిని నామినేట్ చేస్తుందని చెప్పారు ఆ రకంగా ఎందుకు చెప్పవలసివచ్చిందో నాకు అర్థం కావటంలేదు నామినేట్ చేస్తామంటే, ఇది ఏమైనా చిన్న విషయమా? కొన్ని లక్షల రూపాయలకు సంబంధించిన వ్యవహారము కేంద్రప్రభుత్వంనుండి గ్రాంట్స్ వస్తాయి మన ప్రభుత్వంకూడ అప్పులు ఇవ్వవచ్చును కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు అప్పులివ్వవచ్చు ఈ విధంగా దాదాపు ఒక కోటి రూపాయలకు సంబంధించిన వ్యవహారము ఇది అలాంటి బోర్డులో మెంబర్సును మా ఇష్టంవచ్చినట్లు నామినేట్ చేస్తామని చెప్పటం సమంజసంకాదు అది తగనిపద్ధతి అని మనవి చేస్తున్నాను గవర్నమెంట్ ఎందుకు నామినేట్ చేయాలి? ఈ ఫండ్స్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చేవి ఇది యీ ప్రభుత్వంయొక్క గుత్తసొమ్ముకాదు ఇక్కడ ఒక ప్రతిపక్షం ఉన్నది ఈ ప్రతిపక్షం దేశంలోని కొన్ని లక్షల ఓటర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు, ఇటువంటిబోర్డులు నిర్మించేటప్పుడు ప్రతిపక్షాన్ని సంప్రదించవలసి ఉన్నది ఇదివరకు ఉన్న తెలంగాణా యాక్టులో వైస్-ఛైర్‌మన్‌ను కమిటీ ఎన్నుకుంటుందని ఉన్నది మంత్రిగారు తెచ్చిన బిల్లులో వైస్-ఛైర్‌మన్‌ను ప్రభుత్వము నామినేట్ చేస్తుందని ఉన్నది ఇంతకంటె మాకరీ అఫ్ డెమాక్రసీ నాకు ఇంకొకటి కనబడటం లేదు ఛైర్‌మన్‌గా మంత్రిగారు ఉంటారు అందులో మెంబర్సును ప్రభుత్వమే నామినేట్ చేస్తుంది వారిచేత వైస్-ఛైర్‌మన్ ఎన్నుకోబడితే, వైస్-ఛైర్‌మన్‌గా ఎవరో డామినేటెడ్ పర్సన్ వస్తారేమోననే భయంతో ప్రభుత్వమే వైస్-ఛైర్‌మన్‌ను నామినేటు చేసే అవకాశాన్ని యీ బిల్లులో పెట్టారు ఈవిధంగా ప్రభుత్వం ఎందుకు పెట్టవలసి వచ్చిందో నాకు అర్థంకావటం లేదు

రాష్ట్రవ్యాప్తంగా యీ ఖాదీ పరిశ్రమ అభివృద్ధిచెందించడానికిగాను మనం 15 మందిని అనుభవజ్ఞులను nominate చేస్తున్నాము మళ్ళా, ఆ 15 మంది experts కలిసి ఉపాధ్యక్షుని ఎన్నుకోలేని దుర్దశలో ఉన్నట్లుగా ఎంచి, ఆ పదవికి కూడా ఒకరిని మేమే nominate చేస్తాము అని ప్రభుత్వం తయారవుతున్నది ఇదివరకు తెలంగాణాలో Constituted body ఉన్నది, వారు Vice-Chairman ను ఎన్నుకొంటున్నారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోనికూడ ప్రభుత్వం యీ విధంగా ఉపాధ్యక్షుని nominate చేస్తామనడం సమంజసంగా లేదు ఇది, ఇంతకుముందునుంచీ నేను చెబుతున్న వాదనను బలపరచడానికే దోహదం ఇస్తుంది Vice-Chairman ను ప్రభుత్వం అదుపులో ఉంచుకోడానికే యిది దోహదకారి కాగలదని మనవిచేస్తున్నాను

ఇక ఆ బోర్డు ఒక Managing Committee ని ఎన్నుకొంటుంది అంటే, 15 మంది కలిసి నలుగురినో, ఐదుగురినో ఎన్నుకొంటారు వారు చేసిన regulations ప్రకారమే యీ మేనేజింగ్ కమిటీ నడుస్తుంది ఆర్థిక వ్యవహారాలను కూడా చూస్తుంది కాని financial commitment జరిగిన తరువాత బోర్డు ratification చేయకపోయినా ఆ బోర్డు కేవలం నామకేవాస్తే ఏర్పాటుగానే నియామకమవుతుంది ఉదాహరణకు కొన్ని advisory bodies ఉంటాయి Planning Committees లో ఎవరు ఏ తీర్మానం పెట్టినా ఎవ్వరూ ఆచరణ తెలుసుకోరు "నాకు 196 ప్రాజెక్టులు కావాలి" అని తీర్మానం పంపిస్తే వెంటనే pass అవుతుంది ఎప్పుడూ ఆ విధంగా చెప్పరు కాని, అవి అమలు జరుగుతాయా, లేదా అనే ప్రసక్తి తీసుకోబడదు బోర్డు ఒకసారి regulations ను pass చేసిన తరువాత Managing Committee వారు subsidy లు ఇవ్వడంలో గాని, వ్యక్తులకు అప్పులు యివ్వడంలో గాని బోర్డు యొక్క ratification తీసుకోకుండా చేయడం అనేది సమంజసంగా లేదని చెబుతున్నాను ఈ వ్యవహారాన్నంతా ఆ నలుగురి చేతిలోకో, లేక ఒక్కని చేతిలోకో తీసుకోవడానికి ఇక తావివ్వడు ఉందని మనవి చేస్తున్నాను ఆంధ్రరాష్ట్రంలోని యీ పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వంనుంచి ఎంత సహాయం వస్తుందో, ఇంతవరకు ఎన్ని లక్షల రూపాయలు వచ్చాయో, బోర్డు ఏ రకంగా పనిచేసిందో, యీ పరిశ్రమకు ప్రాముఖ్యము ఇవ్వడానికి ఆధారం ఏమిటో, ఏ యే విషయాలలో అభివృద్ధి చేయడానికి యీ బోర్డు పనిచేసిందో మంత్రిగారు ముందుగా చెప్పివుంటే బాగుండేది కాని, వారు ఏమీ చెప్పలేదు పారిశ్రామికులకు సహాయం ఇచ్చే సందర్భంలో మనం ఇక్కడ అనుకొనేరీతిగా needy people కు సహాయం ఇవ్వడం జరగడం లేదని మనవిచేస్తున్నాను

మా జిల్లాలోని కనిగిరి, పొదిలి మొదలైన అయిదారు తాలూకాలలో ఖాదీ పరిశ్రమకు ప్రాశస్త్యం ఉన్నది అక్కడ యీ పరిశ్రమమీదనే ఆధారపడి జీవించేవారు చాలమందిఉన్నారు. అక్కడ, వారందరూ Central Spinners కు సంబంధించిన ఒక ఖాదీ బోర్డు క్రింద పనిచేస్తున్నారు కేంద్రప్రభుత్వం క్రింద ఉన్న Central Khadi Spinners and Weavers Board క్రింద ఇది ఉన్నప్పటికీ ఆ బోర్డుకు యిది ఏ విధంగా సహాయపడుతోంది? అసలు యీ రెండింటికీ వున్న relation ఏమిటి? ఆ బోర్డువారు సహాయం చేస్తే యీ బోర్డు కూడా సహాయంచేస్తారా? లేకపోతే overlap అవుతుందా? Needy people కు సహాయం అందుతున్నదా, లేదా— యీ విషయాలన్నీ మంత్రిగారు చెప్పవలసి వుంటుంది ఆంధ్రరాష్ట్రంలో అనేక ఖాదీ సెంటర్స్ associations క్రింద

పనిచేస్తున్నాయి ఖాదీవీవర్స్ చాలా ఇబ్బంది పడుతున్నారు ఖాదీ నేయడానికి ఆ సొసైటీనుంచి నూలు తీసుకోవాలంటే అతను 40 రూపాయలు deposit చేయాలట Deposit చేయలేకపోతే నూలు ఇవ్వడంకాని, పని చేయనీయడంకాని జరుగదు Deposit కట్టలేని కారణంచేత అనేక రోజుల నుంచి ఖాదీనేసే చేనేత పారిశ్రామికుడు, కేంద్ర ప్రభుత్వం కొంతసహాయం ఇచ్చి ఖాదీ పరిశ్రమను ప్రోత్సహిస్తున్న సందర్భంలో నూలు ఇవ్వబడకుండా, పని కల్పించబడకుండా ఉండడమనేది న్యాయమైన విషయంకాదు మన రాష్ట్రంలో ఇటువంటి కేసులు ఎన్నో ఉన్నాయి రేపు ఏర్పడుతున్న Khadi and Small Scale Industries Board వారు deposit లేకుండానే, ఖాదీ నేత పనివారికి personal security మీద అప్పులు ఇవ్వవలసి ఉంటుంది దీనికి యీ బిల్లులోకూడా provision ఉన్నది వ్యక్తులకుకూడ అవసరమైన సహాయం ఇవ్వాలని ఉన్నది అయితే, ఆ వ్యక్తి ఎవరు ? ఏ పద్ధతిలో ఉండాలనే నిర్ణయం సక్రమంగా జరుగకపోతే జరుగవలసినవారికి సరైన న్యాయం కలుగకుండా పోతుందనే భయం ఉన్నది

మనరాష్ట్రంలో, నెల్లూరుజిల్లా ఖాదీ పరిశ్రమకు ప్రధాన కేంద్రంగా ఉన్నది అక్కడ అనేకమంది ఖాదీ నేస్తుంటారు ఎగుమతి చేస్తుంటారు అక్కడి ప్రజలకుపున్న ఇబ్బందులు ఇన్నీ, అన్నీకాదు ఆ సెంటర్‌లో ఏదో భూతద్దం ఉన్నది ఆ అద్దంతో నేసిన ఖాదీలో పోగులు సరిగా ఉన్నాయోలేదో చూస్తారు పైనుంచి క్రిందివరకు ఒకేరకంగా ఉన్నదా, లేదా, ఎక్కడైనా పోగులు తగ్గినాయా, ఎక్కువ అయినాయా అని పరిశీలిస్తారు లావు ఉండవలసినచోట సన్నంగానూ, సన్నం ఉండవలసినచోట లావుగాను ఉంటే, లేక 60 నంబరు కావాలంటే 40 నంబరులో ఉందనీ . యీ విధంగా నాకులుపెట్టి ఆ నేతపని వారికి ఇవ్వవలసిన 1-0-0, లేక 0-12-0 కూలిడబ్బులలో కోతలు కోస్తారు ఇట్లా ఎందుకు చేస్తున్నారని అడిగితే pure Khadi రావడానికి test పెడుతున్నాము అంటారు ఈ విషయంలో ప్రభుత్వంవారు తగు చర్య తీసుకోవలసియున్నది ఖాదీ ఒడికే కూలిమనిషి ఏ ఊరిలోనో ఉంటుంది, చేతిమీద ఒడుకుతుంది కాబట్టి ఒకేపద్ధతిలో pure Khadi వస్తుందని ఆశించడం న్యాయం కాదు నూటికి ఒకరిద్దరు నేర్పుగా అనుకొన్నట్లుగా నేయగలుగుతారేమో కాని, అందరూ అట్లా నేయాలనడం అసహజమైన విషయం ఇటువంటి సందర్భాలలో పారిశ్రామికులు చాలా ఇబ్బంది పడుతున్నారు ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాన ఏర్పడబోయే ఖాదీ మరియు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ బోర్డువారు కేంద్రసంస్థక్రింద పనిచేసే పారిశ్రామికులకు personal

security మీద వారికి కావలసిన సహాయం ఇవ్వవలసిన అవసరం ఉన్నది అట్లా చేయలేకపోతే ఇది నామ్‌కేవాస్తే బోర్డుగానే ఉంటుంది తప్ప ఏమీ ప్రయోజనం ఉండదు

ఈబోర్డు డబ్బునంతా ఖర్చుచేసినతరువాత Audit Committee report గాని, Accounts Committee reports గాని ప్రభుత్వానికి వస్తాయా ? వస్తే, వాటిని ప్రభుత్వం చూసి ఊరుకుంటుందా ? లేక అసెంబ్లీలోకి వస్తాయా ? అవి యీ సభవారి దృష్టికి ఏవిధంగా తెస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను

నేను మొట్టమొదటనే సూచించినట్లుగా ఇది ఒక Advisory body వంటిది కాదు 10, 20 రూపాయలకు సంబంధించిన వ్యవహారం కాదు ఇది కొన్ని లక్షల రూపాయల వ్యవహారానికి సంబంధించిన విషయం నేతపనిశ్రామికులకు అవసరమైన సహాయం లభించేటట్లు చేయవలసిన బాధ్యత ఉన్నది డబ్బు సక్రమంగా ఖర్చు అవుతున్నదో లేదో చూడడం, పారిశ్రామికులకు అందిన సహాయం సక్రమంగా వినియోగింపబడుతున్నదో, లేదో పరిశీలించడం మొదలయిన పనులను సామర్థ్యంతో నిర్వహించవలసి ఉంటుంది

*(Mr Speaker in the Chair)*

మనం కొన్ని సొసైటీలకు అప్పులు ఇస్తే ఆ సొసైటీయొక్క సెక్రటరీ "నేను సొసైటీ సెక్రటరిని కాబట్టి personal security అక్కరలేదు అనుకొని 20 వేలో, 50 వేలో తీసుకొని, రాజీనామా యిచ్చినంతమాత్రంచేత ఆ తరువాత వచ్చే సెక్రటరీకి సరైన సమాధానం చెప్పేందుకు బాధ్యుడు కాకుండా ఉండడానికి వీలులేదు మన బిల్లులో ఇటువంటి విషయం కూడ ఉండవలసిన అవసరం ఉన్నది నేను బిల్లును support చేస్తున్నప్పటికి, బోర్డు నిర్మాణ విషయంలో, Vice-chairman నియామకం విషయంలో, మేనేజింగ్ కమిటీ functions విషయంలో, Audit Committee విషయంలోనూ ప్రభుత్వం తగు జాగ్రత వహించవలసిన అవసరం ఉన్నదని చెబుతున్నాను ఈ కమిటీ నిర్మాణం చేసేటప్పుడు ప్రభుత్వం అన్ని దృక్పథాలను జాగ్రతగా గమనించాలి ఖాదీ పరిశ్రమలో చాలా కాలంనుంచి పనిచేస్తూ మంచి యనుభవం గడించిన వ్యక్తులను nominate చేయాలి ప్రభుత్వం యీ విషయంలో ఇదివరకు fail అయింది ఇప్పుడైనా శ్రద్ధవహించి కృషి చేయాలని మనవిచేస్తూ నేను విరమిస్తున్నాను

శ్రీ బి వి శివయ్య (మార్టూరు) అధ్యక్షా, ఇప్పటికైనా, చేతివృత్తుల వారిని, కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయాలనే అభిలాషతో ప్రభుత్వంవారు

యీ బిల్లు తెచ్చినందుకు సంతోషపడుతున్నాను ఆంధ్రప్రాంతంలో చట్టపూర్వక మైన సంస్థలు లేకపోబట్టి కేంద్రప్రభుత్వం గాని, All India Khadi Board వారు గాని ఇస్తున్న సహాయాన్ని, అవకాశాలను వినియోగించుకోడానికి వీలు లేకపోతోందని చాలాకాలంనుంచి చెబుతున్నారు వారు ఇచ్చే గ్రాంటులను పూర్తిగా వినియోగించుకోడానికీ, lapse కాకుండా వాడుకోడానికి బిల్లు లేక పోతే అవకాశం ఉండదనుకొని, అట్టి అవకాశాలు కలుగజేసుకోడానికి బిల్లు తెచ్చినందుకు సంతోషంగా ఉన్నది

కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి, ఆయా పరిశ్రమలలో తయా రయ్యే వస్తువుల నాణ్యతను పెంచడానికి, ఈ పరిశ్రమలు దేశంలో ఎక్కడెక్కడ అభివృద్ధిచెందగలవో పరిశీలించడానికి ప్రభుత్వం యీ బిల్లులో అధికారాలు తీసుకుంటున్నందుకు సంతోషం

సెక్షను 3 (ii) (b) లో ఈ బోర్డు యొక్క Members ను ప్రభుత్వమే nominate చేయాలని వుంది ఈ విషయంలో ప్రతిపక్షంవారు వెలిబుచ్చిన అభిప్రాయాలలో కొంతవరకు నిజం లేకపోలేదు 'Not less than 14 persons appointed by Government' అని వుంది అయితే యిందులో చేతివృత్తుల లోను, కుటీరపరిశ్రమలలోను నిపుణులైనవారిని, అనుభవంగలిగినవారిని తప్ప కుండా తీసుకుంటామని వుంటే బాగుంటుంది అనుకుంటున్నాము

'Special Knowledge' అనేదానికి కొన్ని qualifications కూడ చేరిస్తే ప్రభుత్వముపై ఎటువంటి విమర్శలు రావడానికి అవకాశం వుండదు

'నిపుణులైనవారిని యీ బోర్డులో వేయలేకపోయాము వారియొక్క సహాయ సహకారాలు లభించకుండా పోతాయేమో' ననే భయం లేకుండా 6 వ సెక్షనులో ఈ బోర్డు అలాంటివారి సహాయ సంపత్తులను వినియోగించు కొనడానికి అవకాశ ముందని చెప్పారు ఇది బాగున్నదని మనవిచేస్తున్నాను

ఈ బోర్డుకు ఒక non-official member ను secretary గా ఎన్నుకోవాలని వుంది ఇది చాలా మంచిదని అనుకుంటున్నాం కాని 14 మంది సభ్యులను ప్రభుత్వమే nominate చేస్తున్నప్పుడు వైస్-ఛైర్మనుకు కూడా ఎందుకు ఎన్నిక పెట్టకూడదో తెలియడంలేదు ఈ విధంగా ఎన్నిక పెట్టడంవలన ఏదో అయిపోతుందని ప్రభుత్వం అనుకోనక్కరలేదు ఎందుకంటే సెక్షన్ 7 (ii) లో ఛైర్మన్‌గాని, వైస్-ఛైర్మన్ గాని మీటింగునకు హాజరు కాలేకపోతే దానిని preside చేయుటకు యింకొక మెంబరును బోర్డు ఎన్నుకొనవచ్చునని వున్నది

చైర్మన్ లేనప్పుడు మాత్రమే వైస్-చైర్మన్ పనిచేస్తాడు. ఒక ordinary member కంటె ఆయన ఎక్కువ చేసేదేమీ వుండదు. అందువలన ఆ మెంబర్సులో నుండి వైస్-చైర్మన్‌ను ఎన్నుకొనే అవకాశం కల్పిస్తే బాగుంటుంది అనుకుంటున్నాను.

సెక్షను 12 (ii) ప్రకారం adhoc Committees ను constitute చేసే అవకాశం వుంది. ఈ కమిటీలలో బోర్డులో మెంబర్సు కానివారిని కూడా ఎన్నుకొనడానికి అవకాశం వుంది. అయితే Board, Standing Committees లో మాత్రం ప్రావీణ్యంగలవారిని ఎన్నుకొనడానికి అవకాశం లేకపోయినది. అందువలన యీ కమిటీలలో బోర్డులో మెంబర్సు కానివారిని కూడా తీసుకొనడానికి అవకాశం కల్పించాలని కోరుచున్నాను.

ఇక 15 వ క్లాజునుబట్టి యిప్పటికి యీ కమిటీ లేక బోర్డు సరిగా పని చేయడంలేదు, powers execute చేస్తున్నది' అని చెబితే దానిని supersede చేయడానికి అవకాశం వుంది. అయితే ఈవిధంగా చేయబోయేముందు వారు చేసిన దుర్వినియోగం ఏమిటో వారికి తెలియపర్చితే తెలియపర్చవచ్చు, లేకపోతే తెలియపరచక పోవచ్చు. 'The Government may communicate the particulars thereof to the Board' అనివుంది. ఇక్కడ 'may' అనికాకుండా 'shall' అనిపెడితే—it will be an obligation on the part of the Government to communicate such irregularities in the Board.

*Sri A Bhagavantha Rao* "May" in this context means "shall."

శ్రీ బి వి శివయ్య: 'Shall' అని యిక్కడ పెట్టడానికి ప్రభుత్వానికేమీ అభ్యంతరముండదనుకుంటాను. ఆవిధంగా పెట్టడంవలన అక్కడ ప్రభుత్వంయొక్క అభిప్రాయంకూడా స్పష్టంగా వుంటుంది. ఈ క్లాజులో 'may' అనేది దాదాపు అరవైనుసార్లు వచ్చింది. ఏ 'may' కు ఏమి అర్థం వస్తుందో తెలియడం లేదు. మంత్రిగారుకూడా ఒప్పుకున్నారు గనుక యిక్కడ 'shall' పెట్టవలసిందిగా కోరుచున్నాను.

శ్రీ ఎల్ లక్ష్మణదాసు (పాతపట్నం-జనరల్): అధ్యక్షా, 'Cottage and Village Industries Board' ను స్థాపించినందుకు ఎంతో సంతోషాన్ని వెలిబుచ్చుచున్నాను. ఇది దేశానికి-ముఖ్యంగా గ్రామసీమల ఆర్థికపరిస్థితిని బాగుచేయడానికి వుపయోగపడవలసిన బోర్డు.

ఇందులో ముఖ్యంగా ఒక విషయాన్ని మనం ఆలోచించవలసివున్నది ఈ బోర్డులో నియమింపబడిన మనుష్యులయొక్క దృక్పథంపై ఈ బోర్డు దేశంలోని కుటీరపరిశ్రమల (ఖాదీపరిశ్రమ) అభివృద్ధి ఆధారపడివున్నది నిజానికి ఈ బోర్డులో ఎవరు వుండాలి? అనేది ముఖ్యమైన ప్రశ్నే ఈబోర్డులో ప్రతిజిల్లాకు ఒక రిప్రజెంటేషన్ వుండాలని నా వుద్దేశం ప్రధానంగా ఖాదీ యితర కుటీరపరిశ్రమలలో ముందుకు వస్తున్న జిల్లాలకు ప్రాముఖ్యం యివ్వాలని నా కోరిక ఈ నాడు శ్రీకాకుళంజిల్లాలో భారతదేశంలోనేగాక, ప్రపంచ ప్రసిద్ధిపొందిన ఖాదీ ఉత్పత్తి అవుతున్నది

శ్రీ జి ఎల్లమందారెడ్డి , అధ్యక్షా అందుకు మాజిల్లా ప్రసిద్ధి అండి

శ్రీ ఎల్ లక్ష్మణదాసు అధ్యక్షా, పొంతలకోడూరు అనే గ్రామంలో 200 నెం గల ఖాదీ నేస్తున్నారు భారతదేశంలోనే కాదు, ప్రపంచమంతటి లోనే యింతటి సన్నని నూలు తీయడంలేదని యిదివరకే ఋజువు అయింది ఇంకను అభివృద్ధికావలసిన అవకాశాలు అక్కడ కనబడుతున్నాయి

మిస్టర్ స్పీకర్ పొందూరు దానికి దగ్గరేనా?

శ్రీ ఎల్ లక్ష్మణదాసు దగ్గరేనండి పొందూరు ఖద్దరు అంటారుకానీ, పొంతలకోడూరులోనే చాలా ఎక్కువ తయారవుతుంది పురాతనకాలంనుండి అక్కడ యీ పరిశ్రమ వృద్ధిపొందుతూ వస్తున్నది ఖద్దరు పరిశ్రమను అభివృద్ధి చేయడానికి యింకను గుంటూరు వంటి జిల్లాలలో కొన్ని కేంద్రాలు లేక పోలేదు మొత్తం దేశంలో యిటువంటివి చాలా గ్రామాలున్నాయి అయితే ఆయా ఉత్పత్తి కేంద్రాలలో జరుగుతున్న విధానమేమిటి? న్యాయంగా ఉత్పత్తి చేస్తున్నవారికి గిట్టుబాటు అవుతున్నదా? ఈనాడు అనేకమంది అనేక కష్టాలు పడుతున్నారు ఈ పరిశ్రమలో అనుభవం గలిగినవారు అనేకమంది ఉన్నారు వారు యితర ప్రదేశాల్లో యీ పరిశ్రమ అభివృద్ధికి గాను తగు సలహాలు యిచ్చే అవకాశమున్నది

ఇది చాలా ముఖ్యమైన బిల్లు Time వుంటే కనీసం మూడు, నాలుగు రోజులు అయినా దీనిపై చర్చకు అవకాశం వుండాలని నా వుద్దేశం దీనికొరకు బడ్జెటులో అయిదోవంతు సొమ్మును కేటాయించవలసిన అవసరంవుంది కుటీర గ్రామ పరిశ్రమలు అభివృద్ధి చేసుకుంటూ తద్వారా దేశ ఆర్థిక పరిస్థితిని పెంచుకొనడానికి అవకాశముందని జపాను మొదలగు దేశాలను చూసి తెలుసుకొనవచ్చును మనదేశంలో కుటీరపరిశ్రమలకు యితర గ్రామపరిశ్రమలకు ప్రభుత్వం ఎంతవరకు సహకారమిస్తున్నది, ఎంతవరకు ప్రోత్సాహమిస్తున్నది అనే విషయ

ములను ఆలోచించవలసియున్నది ప్రభుత్వానికి కావలసిన వస్తుసామగ్రి అంతా ఈ గ్రామపరిశ్రమలనుండి తీసుకోవలసి ఉంది ప్రధానంగా పెద్ద పరిశ్రమలనుండి వీటికి protection కావాలి ఈ విధంగా protection కలిపించనప్పుడు వీటి కొరకు ఎన్ని బోర్డులను వేసుకున్నా, ఎన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టినా ప్రయోజనం లేదనే విషయం ఒకసారి మన దేశ చరిత్రలో మనం తెలుసు కున్నాం ఎంతో పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్న మన దేశపు గ్రామీణ పరిశ్రమలు దేశంతో పాటు బ్రిటిషు సామ్రాజ్యవాదుల చేతులలోపడి నలిగి పోయిన విషయం మనకు తెలుసు అందువలన పెద్దపెద్ద పరిశ్రమలనుండి వీటికి ఏ విధంగా protection యివ్వాలి ? అనేవిషయం ప్రభుత్వం ప్రధానంగా ఆలో చించాలని మనవిజేస్తున్నాను జపాను దేశానికి వెళ్ళిన కొంతమంది మిత్రులు అక్కడి విషయాలు నాకు తెలియజేశారు జపానులో పెద్దపెద్ద పరిశ్రమలలో తయారైన వస్తువులకు విపరీతంగా ధరలు పెంచి, అందులోవచ్చిన లాభాన్ని గ్రామీణపరిశ్రమలకు subsidy రూపంగా యిచ్చి వాటిని పోషిస్తారట

అందుచేత ఎన్ని యుద్ధాలువచ్చి, ఎన్ని బాధలుపడినా, 10 సంవత్స రాలలో జపాన్ దేశం అన్నిరంగాలలోను ముందుకు పోవడానికి అవకాశం కలిగింది మన దేశం ప్రధానంగా వ్యవసాయికదేశం వ్యవసాయదారుల ఆర్థికపరిస్థితిని బాగుపరచాలంటే, వారికి ప్రోత్సాహమిచ్చి అధికోత్పత్తిని సాధిం చాలి వారు ఉత్పత్తిచేసిన సరుకునకు గిట్టుబాటు ధర నిర్ణయించి, market చూపించాలి

మనదేశంలో తయారయ్యే సరుకునకు ఇక్కడే కాకుండా, ఇతర దేశాలలో కూడా మనం members ను స్థాపించుకోవాలి ఒక వస్తువు రు 3 లకు తయారవుతుంటే, అదేధరకు అమ్మడానికి సాధ్యంకాదు అందువల్ల ప్రభుత్వమే కొంత ధనాన్నయినా పెట్టుకొని market లో వీటికి విలువ కలిగించాలి అది ఏవిధంగా చేయాలంటే పెద్ద మిల్లులలో తయారవుతున్న వస్తువులపైన ఎక్కువ ధరలువేసి, ఆ వస్తువుకంటె ఈ వస్తువే సామాన్యప్రజకు అందుబాటులో ఉండేటట్లు ఆ నష్టాన్ని ప్రభుత్వమే కొంతకాలం భరించుకుంటే, సామాన్య ప్రజలయొక్క ఆర్థికస్తోమత పెరిగి తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది అందుకు ప్రధానంగా పెద్ద పరిశ్రమలనుంచి చిన్న పరిశ్రమలకు రక్షణ ఉండాలి ప్రభుత్వం తనకు కావలసిన అన్ని విషయాలలో ఈ Village Industries లో తయారవుతున్న, వస్తువులను ఈ ఖాదీని తప్పకుండా ఉపయోగించాలని, ఈ విషయంలో ప్రతిపక్ష సభ్యులుకూడా ఖాదీని తప్పకుండా వాడాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను ఈనాడు ఈ బోర్డును స్థాపించడంలో, లేక ఈ బిల్లును

తీసుకురావడంలో ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం చాలా మంచిది ఈ బోర్డుల స్థాపనవల్ల ప్రతి జిల్లాలోనూ ఈ పరిశ్రమలపట్ల ఖద్దరుపట్ల అభిమానముండి, దీనిని ముందుకు తీసుకొనిపోతామనే వ్యక్తులను ఇందులో ఉంచితే, ఆ పరిశ్రమ అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది అవసరం వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వంనుంచి కాని, మన ప్రభుత్వంనుంచి కాని ఎక్కువ సహాయాన్ని పొంది ఈ బోర్డును ఎక్కువగా బలపరచి ప్రజల ఆర్థికపరిస్థితులను బాగుచేయాలని మనవి చేస్తున్నాను నేనుచేసిన సూచనలను ప్రభుత్వం గమనించి వాటిని బిల్లులో కాని rules లో కాని పొందుపరచాలని మనవిచేస్తూ నేను ఇంతటితో విరమిస్తున్నాను

మిస్టర్ స్పీకర్ 9-12-58, 10 12 58 తేదిలలో (రేపు, ఎల్లుండి) ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సమితి, జిల్లా పరిషత్‌ల బిల్లు తీసుకుంటాము తరువాత time ఉంటే ఖాదీ బోర్డు బిల్లు మళ్ళీ తీసుకొందాము వరదలను గురించిన చర్చ 11 వ తేదీకి పెడుతున్నాను I am announcing for the benefit of everybody that the motion regarding flood relief will be taken up on the 11th December

శ్రీ పి సుందరయ్య ఆ బిల్లు పూర్తయిన తరువాత రెండుగంటలు Public Service Commission Report పై చర్చ ఉంటుంది 11 వ తేదీ agenda ను 10 వ తేదీకి తెస్తున్నాముకదా ?

మిస్టర్ స్పీకర్ Public Service Commission Report పై చర్చను 10 వ తేదీన, జిల్లా పరిషత్ బిల్లు పూర్తయిన వెంటనే, తీసికొందాము వరదల పైన చర్చ పూర్తయినాక 12 వ తేదీ విషయం తరువాత చూదాము ఈ సభను రేపు ఉదయం 9 గంటలకు వాయిదా వేస్తున్నాను

*The House then adjourned till Nine of the clock on Tuesday, the 9th December, 1958.*